
JESUS REDEEMS MINISTRIES

# యవ్వనస్తుల ప్రపంచం

నవంబరు 2025



నా రక్తముచేత రక్షించబడిన నా పిల్లలు నాతో చేరుటకు,

# త్వరగా వచ్చుచున్నాను!

# ప్రధానద్వారము

నాకు ప్రియమైన యవ్వనస్థులార!

యేసయ్య నామములో నీకు నా ప్రియమైన శుభాకాంక్షలు!

యేసయ్య కొరకు పట్టుదలతో జీవించుచున్న మిమ్మల్నందరిని చూచేటప్పుడు నా హృదయం సంతోషించుచున్నది. ప్రపంచమును దాని కోరికలు నేత్రాశలు వెంబడించుచున్న విస్తారమైన యవ్వనస్థుల మధ్యలో. యేసయ్య కొరకు పట్టుదలతో పరిశుద్ధముగా జీవించుచున్న మీరందరు అదృష్టవంతులు.

కొందరు యవ్వనస్థుల హృదయములో కలిగే తలంపు ఏమనగా, దేవుని కొరకు మాత్రమే పట్టుదలతో జీవించుచున్నాను. పలు పాప శోధనలను ఎదుర్కొని. యేసయ్య కొరకు ప్రత్యేకించబడిన జీవితము జీవించు నాకే నిందలు, శ్రమలు కలుగుచున్నది. కాని అబద్దపు క్రైస్తవులుగా జీవించుచున్నవారు సంతోషముగా ఉన్నారు. మనసు సొమ్మసిల్లిపోయెదరు. మీ యొక్క పని అగ్ని ద్వారా తెలియపరచబడును (1 కొరింథీ. 3:13) అని లేఖనము చెప్పుచున్నది. అతని యొక్క పనితనము తెలియపరచబడును; రోజైనది దానిని తెలియజేయును. ఏలయనగా అది అగ్నిచేత తెలియజేయబడును. అతని యొక్క పనితనం ఏ విధమైనది అగ్నియైనది పరిశుద్ధపరచబడును.


ఎలాగయినను జీవించవచ్చును అని ప్రపంచం చెప్పుచున్నది. దేవుని యొక్క పిల్లలైన మనము అంత్యకాల ఉజ్జీవములో వినియోగించబడవలెనంటే. లోకము కొరకు నటించకుండా వేరుచేయబడిన జీవితము జీవించవలెను.

మోషే 3 నెలలనుంచి 40 వయస్సువరకు అంతఃపుర జీవితమును జీవించెను. కాని ఆయన ఎవరు, ఎవరికి చెందినవాడు, అని తనను చిన్న వయస్సు నుంచి కాపాడారు. తన యొక్క ప్రజలు ఎవరు, తన యొక్క దేవుడు ఎవరు అని తెలిసినవెంటనే పాపపు సంతోషమును అనుభవించుటకంటే దేవుని యొక్క ప్రజలతో తన యొక్క శ్రమలను అనుభవించుటనే ఎన్నుకొన్నారు (ఎఫెసీ. 11:25).

మోషే యొక్క పట్టుదలను చూసిన దేవుడు, సమస్త ఇశ్రాయేలీయులను నడిపించుటకు అతనిని ఒక నాయకునిగా ఎన్నుకొన్నారు. అతని ద్వారా అద్భుత సూచనలను చేశారు.

మోషే తరువాత యెహోషువ యొక్క క్రయధనమును, పట్టుదలను చూసి తరువాత నాయకునిగా హెచ్చించి వినియోగించారు. ఇదే విధంగా దేవుని కొరకు పట్టుదలతో జీవించుటకు జీవించే మిమ్మల్ని ఆ విధంగానే హెచ్చించును. మీరు ఇతరులతో మిమ్మల్ని పోల్చుకొని, మనస్సు సొమ్మసిల్లి పోకుండా ప్రభువును మాత్రము కన్నులకు ముందుగా నిలుపుకొని మీ యొక్క పరుగును చక్కగా పరిగెత్తండి. మోషే ఎలా ప్రభువు ఇష్టములేని పరుగును వదిలి, ప్రభువు కొరకు శ్రమలను అనుభవించుటకు తనను అప్పగించుకొన్నారో ప్రభువు అతని ద్వారా ఇశ్రాయేలీయులకు గొప్ప రక్షణను అనుగ్రహించారు, అదే విధంగా మీరు కూడ ప్రపంచ ఆశలను ద్వేషించి దేవుని కొరకు పట్టుదలతో నిలిచేటప్పుడు మీ ద్వారా మీ యొక్క గ్రామములో, పట్టణములో ప్రభువు గొప్ప కదలికను తీసుకొనివచ్చును అనే దాంట్లో ఎటువంటి సందేహము లేదు. మీ కొరకైన ప్రతిపలము ఆయనతో కూడ కలుగుచున్నది!

క్రీస్తు పరిచర్యలో
మోహన్ సి.లాజరస్



# రాకెట్ మ్యాన్!



**ప్రియమైన యవ్వన సాధకులకు నా యొక్క ప్రియమైన శుభాకాంక్షలు! మనవద్ద ఏదో ఒక లోపము లేదా ఏదో ఉండినట్లయితే, పెద్ద మొత్తంలో దానిని చూపి మన యొక్క విజయమునకు మనమే ముగింపు వేసుకుంటాము. కాని కొందరు మాత్రమే లోపములను విజయాన్నికి ప్రారంభముగా చేసుకొని విజయమును పొందుకొనుచున్నారు. అలా విజయమును పొందుకొనిన సాధకుల యొక్క జీవితము మీ కొరకు.**

గెబ్రియేల్‌జిన్హో (Gabrielzinho) బ్రెజిల్ యొక్క సాండర్ రీటా డో సబూకాలో 2002వ సంవత్సరం జన్మించారు. జన్మించినప్పుడే Phocomelia అనబడే లోపముతో జన్మించారు. (Phocomelia అనేది ఒక అరుదైన లోపము కలిగించే వ్యాధి. ఇందులో చేతులు లేదా కాళ్ళు శరీరముతో నేరుగా చేర్చబడి, మధ్యభాగములో లేకుండా చాలా చిన్నదిగా కనబడును). అందువలన గెబ్రియేల్‌జిన్హో యొక్క చేతులు పుర్తిగా లేకుండా, చేతులకు ఎదుగుదల లేకుండా చాలా చిన్నదిగా ఉంది. వీరిని చూసిన అనేకులు ఈ బిడ్డవలన ఇతరుల వల సాధారణంగా జీవించుట సాధ్యపడదు అని తలంచారు. కరువు మరియు ఆరోగ్యం లోపము వంటి రెండు సవాళ్ళను ఎదుర్కొనుటకు గెబ్రియేల్‌జిన్హోకు ప్రతిరోజు జీవితమునకు సులభమైన చర్యలను చేయుట కష్టముగా ఉండేది. అయినను, ఆయన యొక్క తల్లిగారు "నా యొక్క కుమారుడు సాధారణముగా జీవితమును జీవించగలడు, దానికన్నా శ్రేష్టమైన జీవితమును కూడ జీవించగలడు అనే నమ్మకముతో ఎల్లప్పుడు ఇతనిని ప్రేరేపించి పెంచ్చారు. గెబ్రియేల్‌జిన్హో చేతులు లేకున్నను, నాలుగు లేదా అయిదు వయస్సులోనే ఈత నేర్చుకున్నారు. ఇతని యొక్క 13వ వయస్సులో ఆయన యొక్క వ్యాయామ ఉపాధ్యాయుడు, ఇతనికి తెలియకుండా, ఈత పోటీలో ఇతని పేరును నమోదు చేశారు. ఆశ్చర్యముగా, ఆ పోటీలో గెబ్రియేల్‌జిన్హో మూడు స్వర్ణపథకములను సాధించారు. అదే ఆయన యొక్క విజయ ప్రయాణాన్నికి మొదటి మెట్టు. దీనికి తరువాత ఈత శిక్షణలో ఎక్కువ శ్రద్ధ చూపించారు. చేతులు లేకుండా ఈదుట అసాధ్యముగా తోచినను, గెబ్రియేల్‌జిన్హో తన నడుమును కాళ్ళను ఉపయోగించి డాల్పిన్ లాగ నీటిలో ఈదుటకు ప్రారంభించారు.

Cruziero అనబడే ప్రముఖ క్లబ్బులో శిక్షణ పొందుట ప్రారంభించారు. అక్కడ గల వీరులు మరియు శిక్షకులు ఆయనకు మిక్కిలి ఆదరణనందించారు. వారములో ఆరు రోజులు, ప్రతిరోజు పలు గంటల సేపు శిక్షణ పొందుకొని, తన యొక్క శరీరమును ధృఢపరచారు. చిన్న విజయములు ఆయనను ప్రోత్సహించుటకు, పెద్ద కలతో ఆయనను ముందుకు నడిపించారు.

☞ **2019లో పెరూ దేశములో నిర్వహించిన Parpaan America Gamesలో ఆయన స్వర్ణము, వెండి, మరియు ఇత్తడి పొందుకొని బ్రెజిల్ యొక్క పేరును హెచ్చించారు.**

☞ **2020లో టోక్యో పారా ఒలింపికులో రెండు స్వర్ణము, ఒక వెండి సాధించి ప్రపంచ రంగములో ప్రసిద్ధిపొందారు.**

☞ **2024 పారీస్ పారాలింపిక్స్‌లో మూడు స్వర్ణ పథకములు పొందుకొని రాకెట్ మ్యాన్ అనే పేరుతో ప్రసిద్ధిపొందారు. క్రీడాకారులకొరకైన యస్2 విభాగములో 200 మీటర్ ఫ్రిసిడైస్ పోటీలో గెబ్రిలియో పందెము దూరమును 3:58:92 సెకనులో దాటి స్వర్ణపథకమును సాధించెను. 100 మరియు 50 మీటర్ బాక్స్ స్ట్రోక్ (Backstroke) పోటీలోను గెబ్రిలియో పథకములను సాధించియున్నారు.**

నేడు, గెబ్రియేల్‌జిన్హో ఒక ప్రపంచ ప్రసిద్ధిగాంచిన పారాలింపిక్ నక్షత్రముగా ఉన్నారు. దానితో పాటు, ఆయన జర్నలిజంలో (Journalism) విద్యార్థిగా తన యొక్క విద్యను కొనసాగించుచున్నారు. లాస్ ఎంజెలులో నిర్వహించబడబోవుచున్న2028 పారాలింపికులో పాలుపంచుకొనుటే ఇతని యొక్క తరువాత లక్ష్యముగా ఉన్నది...



**దీనిని చదివే స్నేహితుల్లారా, శారీరక లోపముతో ఒక ఆటంకముకాదు, మానసిక లోపమే నిజమైన ఆటంకముగా ఉంటుంది. మనము చేయదగిన సాధారణ పనులను కూడ ఆయన చేయుటకు సాధ్యపడదు దానిని ఒక విషయంగానే తలంచకుండా, మానసిక దృఢత్వముతో లోకములో చిహ్నముగా ప్రశంసించబడుచున్నారు. కొంచం ఆలోచించండి, లోపము మీలో ఎక్కడ ఉన్నది? మనస్సులోనా లేదా శరీరములోనా?**

# PILOT






కోవిల్ పట్టి అనబడే గ్రామములో జన్మించి, Pilot కావలెను అనే కలతో పలు కఠోరమైన బాటలో దాటుకొని చదువుకొని, నేడు Pilot Academy (ARK 27 Aviation) నిర్వహించుచున్న సహోదరుడు ఇయాని సామువేలు గారు, పైలెట్ అవ్వుటకు ఎన్ని సవాళ్ళను ఎదుర్కొనెను అని అతనివద్ద అడిగి తెలుసుకుందాం?

## Hi, Brother... మీ యొక్క కుటుంబము మరియు చిన్ననాటి ప్రాయమును గురించి చెప్పండి?

నేను తూత్తుకుడి జిల్లా కోవిల్ పట్టిలో ఒక క్రైస్తవ కుటుంబములో జన్మించాను. నా యొక్క తండ్రిగారు ఒక public prosecutorగా ఉన్నారు. అమ్మగారు పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలిగా పదవీవిరమణ చెందారు. నాకు ఒక అక్కగారు, వారు వైద్యురాలిగా ఉన్నారు. చిన్ననాటినుంచే pilot కావలెను అనేదే నా యొక్క లక్ష్యం. చిన్న వయస్సునుంచే మీరు ఏమి అవ్వాలనుకున్నారు అని అడిగినప్పుడు, “నేను పైలెట్ కావలెను” అని చెప్పేవాడిని. ఆ వయస్సునుంచే నేను ఒక పైలెట్ అనే కలతో జీవించుటకు ప్రారంభించాను.

## మీ యొక్క చదువు మరియు యవ్వన ప్రాయములో మీ యొక్క జీవితములో కీలక మార్పులు ఏ విధంగా ఉన్నది?

నేను చిన్న వయస్సునుంచే చక్కగా ఆలయమునకు వెళ్లేవాడిని. నా తల్లిదండ్రులకు లోబడే బిడ్డగా ఉన్నాను. కాని 8వ తరగతినుంచి 10వ తరగతివరకు బాగ కొంటెతనముగాను, స్నేహితులతో కలిసి ఊర్లు తిరుగుట, ట్యూషన్ వెళ్లకుండా బయట వెళ్ళుట వంటి పనులు చేసేవాడిని. నా యొక్క ఇంట్లో ఎటువంటి లోటు లేదు., నా తల్లిదండ్రులు నన్ను బాగా చదివించారు; సమస్త వసతులు చేసిచ్చారు. కాబట్టి తరువాత ఏమి చెయ్యవలెను అనే తలంపు లేకుండా, లోకులు ఏమి చేస్తారో అదే విధంగానే నేను జీవించుచుండేవాడిని.

ఈ పరిస్థితిలో 10వ తరగతి చదివేటప్పుడు, నాయొక్క కుడివైపు మొహమే లేని స్థాయికి ఒక పెద్ద విపత్తు సంభవించింది. ఆ విపత్తు సంభవించినందువలన నేను అనేక రోజులలో ఇంట్లో ఉండవలసిన పరిస్థితి ఏర్పడినది. పాఠశాలకు వెళ్ళుటకు సాధ్యపడదు, ఎక్కడికి వెళ్ళుటకు సాధ్యపడని పరిస్థితి. అప్పుడే నా యొక్క భవిష్యత్తును గురించి ఆలోచించుటకు ప్రారంభించాను. అప్పుడే నేను ఇంకా దేవునికి దగ్గరయ్యేందుకు ప్రారంభించాను. దానికి తరువాత లేఖనమును చదువుటకు ప్రారంభించాను. యేసయ్యను గురించి ఇంకా ఎక్కువగా తెలుసుకొనవలెను అనే కోరిక కలిగినది. కుటుంబ ప్రార్థనలో కలిసి ప్రార్థించుటకు ప్రారంభించాను. దానీ తరువాత నేను ఒక స-న క్రమశిక్షణకు వచ్చుటకు ప్రారంభించాను ప్రార్థన ఎంత ముఖ్యమైనది. యేసయ్యతో కలిసి జీవించుట ఎంత ముఖ్యమైనది అనే విషయాన్ని తెలుసుకున్నాను. ఇదే నా యొక్క జీవితములో ఒక కీలక మార్పుగ ఉన్నింది.

## పైలెట్ కావలెను అనే కలను పొందుటకు మీరు తీసుకున్న ప్రయత్నములు ఏమి?

10వ తరగతి ముగించేటప్పుడు యేసయ్యకు నన్ను అప్పగించుకున్నాను. ప్రతిరోజు ప్రార్థనలో అలవాటును అవలంబించాను. ప్రార్థించే కొలది నేను ఏమి

చెయ్యవలెను. ఏమి చెయ్యకూడదు అనే విషయమును తెలుసుకున్నాను. 10వ తరగతి ముగించిన తరువాత, పైలెట్ అయ్యేందుకు ఏమి చెయ్యవలెను అని ఎక్కువగా దర్యాప్తు చేయుటకు అన్వేషించుటకు ప్రారంభించాను. నా యొక్క మార్గమును నిర్దేశించుటకు ఎవ్వరు లేరు. నా కుటుంబములోను సరే, స్నేహితుల పరిసరాలలోను సరే, Aviation సంబంధముగా ఎవ్వరు విద్యావంతులు లేరు. నేను Diploma in EEE తీసి చదివి ముగించాను.

దాని తరువాత నా తండ్రివద్ద నేను "పైలెట్ చదువుటకు ఆశపడుచున్నాను" అని చెప్పినవెంటనే, వారు కూడ చాలా స్థలాలలో దర్యాప్తు చేసి, చివరిగా చెన్నైలో వీటి అభ్యాసమునకు సంబందించిన Institution ఉన్నది అనే విషయాన్ని ఎరిగి, చెన్నైకి వెళ్ళి నేను Flight Dispatch అనే ఒక Course తీసి చదువుటకు ప్రారంభించాను. ఈ కోర్సు తీసి చదువుచున్నప్పుడే, పైలెట్ అయ్యేందుకు ఇది చదువవలసిన ఆవశ్యకత లేదు అని చెప్పారు. ఇది నాకు అతి పెద్ద ఏమార్పుగా ఉన్నది. ఎన్ని ఏమార్పులు కలిగినను ప్రార్థనను నేను వదలలేదు. ఇంకా ఎక్కువగా యేసయ్యను వెదకుటకు ప్రారంభించాను.

అప్పుడే ప్రబువు నన్ను తరువాతి స్థాయికి తీసుకొని వెళ్ళారు. అనగా Pilot Training Academyలో చేరి చదువుటకు ఒక అవకాశమును దేవుడు అనుగ్రహించారు. అందులోను పెద్ద ఏమార్పు చెందవలసిన ఒక పరిస్థితి కలిగినది. ఇలా పలు ప్రయత్నములను చేసి, ప్రతి యొక్క దశలోను ఎక్కువ పోరాటములను ఎదుర్కొని చదివాను.







## ప్రయత్నమును వదలకుండా ప్రయత్నించారు... మీరు చదివిన కోర్సు తగినదిగా ఉన్నదా?

నేను యేసయ్యకు అత్యంత సన్నిహితంగా అయ్యేందుకు ప్రారంభించాను, నేను పైలెట్ కావలెను అని ప్రార్థనలో చాలా పట్టుదలతో అడిగేందుకు ప్రారంభించాను. ఆ పరిస్థితిలో, నేను ఏమి చెయ్యవలెను, ఏమేమి చెయ్యకూడదు అనేదానిని నేర్పించారు. ఆ సమయములో దేవుని యొక్క ఆజ్ఞ చొప్పున న్యూజిలాండునందు చదువుటకు వెళ్లాను. అక్కడ కూడ అనేక సమస్యలను ఎదుర్కొనవలసిన పరిస్థితి కలిగింది. విదేశాలలో చదువుచున్నప్పుడు, అకస్మాత్తుగా నాన్నగారికి ఆరోగ్య పరిస్థితి విషమించింది. వెంటనే, 'చదువును కొనసాగించాలా వద్దా' అనే ప్రశ్న నాలో కలిగినది. చదువును వదిలి నాన్నగారిని చూసేందుకు వెళ్ళినట్లయి6 నా యొక ్క కలను సాధించలేను. ఇలా పలురకాలైన ప్రశ్నలతో ప్రభువును చూసి నేను ప్రార్థించాను. న్యూజీలాండులో నేను వెళ్ళుచున్న ఆలయములో గల స్నేహితులవద్ద చెప్పి తండ్రిగారికి ప్రార్థించినప్పుడు, తండ్రిగారికి స్వస్థత లభించింది. నాలో ఇంకా విశ్వాసము అభివృద్ధి చెందింది. ప్రార్థించేకొలది ప్రభువును వెదB కొలది ఇంకా ఆశ్చర్యమైన విషయములను పొందుకొనుటకు ప్రారంభించాను. నేను నా చదువును ముగించి 2019వ సంవత్సరం ఇండియాకు వచ్చాను.

## అబ్బా... ఇన్ని పోరాటముల తరువాత చదువును ముగించి స్వంత దేశమునకు వచ్చారు... విదేశములకు వెళ్ళి చదువుచున్న మీకు మంచి కొలుగు వెంటనే కలిగినదా?

(నవ్వుతూ) లేదు...! నేను ఉMృగమునకు వెళ్ళినట్లయి6 p ilotగా ఖచ్చితంగా అవ్వుతాను అని పట్టుదలతో ప్రార్థించేవాడిని. నా ప్రార్థనకు కొన్ని నెలలు జవాబు లభించలేదు. ఉMృగము లేకుండా ఉండేటప్పుడు అనేక సమస్యలు ఎదుర్కొన్నాను. మరలా అకస్మాత్తుగా నాన్నగారికి అనారోగ్యం కలుగుటతో 2019వ సంవత్సరం ఆగష్టు నెల మరణించారు. నాన్నగారు మరణించిన తరువాత నాకు ఏమి చెయ్యాలి అని తెలియలేదు. నా

అక్కగారికి అప్పుడు వివాహము జరగలేదు. దానికి ఏమి చేసేది అని బాగ సతమతమయ్యాను. నేను చదివి ముగించి కూడ ఉద్యోగము చూడకుండా మొండిపట్టుతో ఉన్నాను. ఇటువంటి పరిస్థితిలో నాన్నగారు లేనందువలన, కుటుంబమును తరువాతి స్థాయికి తీసుకొని వెళ్ళవలసిన స్థితికి చేరుకున్నాను. ప్రభువు నా ప్రార్థనను విని 2022వ సంవత్సరము అక్కగారికి మంచి విధంగా వివాహము జరిపించుటకు సహాయము చేశారు. ఇది నా వలన కలిగినది కాదు, ఇది పూర్తిగా ప్రార్థన వలన కలిగినది!

ఇటువంటి పరిస్థితిలో నేను ఒక రోజు నాలుమావడికి వచ్చి మోహన్ అంకుల్, పన్నీర్ సెల్వాం అంకుల్ ఇద్దరిని కలిసి చూసి మాట్లాడేటప్పుడు, "నీవు చదివి ముగించి తరువాత ఇంట్లో వ్యర్థంగా ఉండకూడదు, మీ కొరకైన పని ఏదైనను సరే దానిని చెయ్యవలెను," అని సలహానిచ్చారు. వారు 2 వ్యక్తులు ఇచ్చిన సలహాను విని ప్రార్థించినప్పుడు, నాలో చలనం కలిగింది. దాని తరువాత నా ప్రార్థన విధమే భిన్నంగా మారింది. ప్రభువు యొక్క మార్గదర్శకము చొప్పున, చెన్నైలో నేను అడిగిన శాఖయైన Aviation Collegeలో Administrative Officer గాను Assistant Professor అయ్యేందుకు 2 సంవత్సరములు ఉద్యోగము చేశాను. ఉద్యోగము చేసేందుకు ముందు పలు ప్రణాళికలను సిద్ధపరచియుంచాను. ఆ ప్రణాళికను పలు కంపెనీలలో సమర్పించేటప్పుడు ఒక బృందము, క్రొత్త బిజినెస్ ప్రారంభించవచ్చును అని నన్ను ఆహ్వానించింది. ARK 27 Aviation Academyని ప్రారంభించాను. (ARK – నోవా యొక్క ఓడ).





## సూపర్... ARK 27 Aviation Academy అంటే ఏమి? ఇప్పుడు ఈ Aviation Class ఎలా నిర్వహించబడుచున్నది?

Aviation Academy అనగా pilot training academy పైలెట్ అయ్యేందుకు కోరిక గల విద్యార్థుల యొక్క అవసరతలను నివృత్తి చెయ్యుటే ఈ ARK 27 Aviation Academy. అంటే నేను చదివేటప్పుడు నాకు మార్గము చూపుటకు ఎవ్వరు లేరు. అందువలన నేను ఎక్కువ సమస్యలను ఎదుర్కొన్నాను. తరువాత తరాన్నికి ఈ సమస్య లేకుండా, వారికి మార్గము చూపించవలెను అనేదే నా యొక్క ఉద్దేశము. నేను ఒక పైలెట్ కావలెను అని మొండిపట్టు పట్టిన నన్ను, ఇప్పుడు Aeroplane కొనే స్థాయికి గల ఒక బృందముతో కలిసి నన్ను హెచ్చించియున్నారు.

## యవ్వనస్థులకు ఏమి చెప్పదలచుకున్నారు?

యవ్వనస్థులైన మీరు ఒక నిర్ణయమును తీసుకునేటప్పుడు, మొదటగా ప్రభువును ముందుంచి చెయ్యండి. అప్పుడు దేవుడు కార్యములను సఫలము చెయ్యును. యవ్వనస్థులు ఎన్నటికి బద్ధకస్థులుగా ఉండకూడదు. ఒక ఓటమి సంభవించినట్లయితే అక్కడే నిలబడకుండా, తరువాతి స్థాయికి ముందుకు వెళ్లవలెను. అంతేగాక ఎక్కువ ప్రయాసములను తీసుకునేటప్పుడు ఖచ్చితంగా దేవుడు మిమ్మల్ని కూడా హెచ్చించును. కాని అంతవరకు ప్రభువు హస్తములో ఒదిగియుండవలెను. ఎప్పుడైతే మీరు దేవుని వెదకుతారో, అప్పుడే దేవుని మీద భయం ఉండును. దేవునికి విధేయుడైయుండుటయే జ్ఞానమునకు ప్రారంభము అనే వాక్యమునే నేను నేటి వరకు పాటించుచున్నాను. ప్రభువుకు ప్రథమ స్థానమునిచ్చేటప్పుడు మీ యొక్క చదువులో, ఉద్యోగములో ప్రభువు మిమ్మల్ని హెచ్చించును.

# ఇది కాదు TRENDU...!

హలో ఫ్రెండ్స్ ఎలా ఉన్నారు? ప్రతినెల యవ్వనస్థులను దారిమళ్ళించే Trendy యైన విషయములను ఈ శీర్షికలో చూచుచున్నాము. ఈ నెల trend అనే పేరులో మనలను దారి మళ్ళింప జేసే ఇతర విషయములను గురించి చూడబోవుచున్నాము. యవ్వనస్థులైన మనము ఇతరులను ఆకర్షించుటకు కొన్ని విషయములు, మనల్ని ఎరుగకుండానే తప్పిపోజేయుచున్నది. ప్రస్తుతం యవ్వనస్థులు భక్తిలో వేళ్ళునుకునే ఒక విషయం, ప్రతి విషయాన్నికి స్నేహితులతో కలిసి Celebrations, Parties మరియు Travel. ఇటువంటి విషయములు జాలిగా ఉండినను అనవసర ఖర్చులకు, శరీరము మరియు ఆత్మ బలహీనతచెందుట చేయుచున్నది. కొన్ని సందర్భములలో పరిమితి దాటినప్పుడు, అది యవ్వనస్థుల యొక్క భవిష్యత్తును పాడుచేయుచున్నది.

లేఖనములో ఉత్సవాలను గురించి ఉజ్జీవముతో యోబు యొక్క పిల్లలు తమ్మయొక్క జన్మదినమును ప్రత్యేకముగా చేసుకొనియున్నారు, కాని యోబు ఉత్సవాలు ముగిసినవెంటనే తన యొక్క పిల్లలు పాపము చేసి యుండెదరు అని తలంచి, శ్రద్ధతో బలినర్పించి పిల్లలను శుద్ధీకరించెను. అది ఒక భద్రత వలయముగా ఉండినది. కాని యాకోబు యొక్క కుమార్తెయైన దీనా  షెకెమును చూసేదానికి వెళ్ళి భద్రతా సరిహద్దుకు బయటకు వెళ్ళినందువలన తన యొక్క శీలమును కోల్పోయెను.

లేఖనములో చూసేటప్పుడు, "ఎవడైనను అధ్యక్షపదవిని ఆశించినయెడల అట్టివాడు దొడ్డపనిని అపేక్షించుచున్నాడను మాట నమ్మదగినది." (1 తిమోతి 3:1). సాధారణముగా పర్యవేక్షణ పదవిలి ఆశించేదిలేదు, నేడు స్పష్టముగా చెప్పాలి అంటే, లోబడియుండవలెను. కాని 1 పేతురు 5:5,6లో అపోస్తలుడైన పేతురు యవ్వనస్థులు లోబడియుండవలెను అని చెప్పుచున్నాడు. యోసేపు అనబడే యవ్వనస్థుడు తనను దేవుడు పర్యవేక్షించుచున్నాడు అనే తలంపుతో పనిచేసినందువలన జయమును పొందుకొన్నారు. ఉత్సవములు పర్యవేక్షణతో, కట్టుబాట్లతో ఉంటేటప్పుడు, యవ్వనస్థులకు ఆశీర్వాదము. మాయ కన్నులకు తప్పించుకొనవచ్చును.

జ్ఞానియైన సొలొమోను తన యొక్క వాక్యములో, "యౌవనుడా, నీ యౌవనమందు సంతోషపడుము, నీ యౌవనకాలమందు నీ హృదయము సంతుష్టిగా ఉండనిమ్ము, నీ కోరికచొప్పునను నీ దృష్టియొక్క యిష్టము చొప్పునను ప్రవర్తింపుము; అయితే వీటన్నిటినిబట్టి దేవుడు నిన్ను తీర్పులోనికి తెచ్చునని జ్ఞాపక ముంచుకొనుము;" (ప్రసంగి 11:9) అని చెప్పుచున్నారు. ప్రస్తుత కాలము సంతోషమును బయలుపరచుటకు ఆటపాటలకు దారి మళ్ళించి అదే Trend అని చెప్పే యవ్వనస్థుల బృందమా ! ఆలోచించి చూడు ! నీవు వెళ్ళే మార్గము నీకు (సంపూర్ణ సమాధానమును సంతోషమును ఇచ్చుచున్నదా? స్వల్ప కాల సంతోషము కొరకు, నీ యొక్క భవిష్యత్తును, నీ యొక్క నిత్య జీవమును కోల్పోకు !

నీ అలవాట్లు కపటోపాయములను వదిలి, నిత్య సంతోషమును అందించే మంచి విషయములను నీ యొక్క Trendగా మార్చు. నిత్య సమాధానమునందించే యేసు క్రీస్తు తెలియజేసే కార్యములను నీ యొక్క Trendగా మార్చు. ఏలయనగా ఈ లోకమును. జయించిన ఆయన ఒకరు మాత్రమే (యోహాను 16:33).





# త్వరగా వచ్చుచున్నాను!!

లోక దృష్టియందు ముందు పాపములో ప్రజలను కాపాడే రక్షకునిగా. యేసు తమ యొక్క మొదటి రాకడలో కనుబరచుకొన్నారు. లోక రక్షకునిగా తండ్రిద్వారా పంపబడిన యేసు క్రీస్తు, మనందరికి ఒB బలిగా సిలువలో తమ్మును అప్పగించుకొని, రక్షణ యొక్క క్రియను నెరవేర్చెను. మరణించి మూడవ రోజు సజీవుడైన పరమునBగిన యేసు, ఆయన చెప్పినట్లుగానే మరలా ఈ భూమికి న్యాయాధిపతిగా రాబోవుచున్నారు. ఆయన యొక్క న్యాయతీర్పుకు ఎవ్వరు తప్పించుకొనలేరు. క్రీస్తు యొక్క రెండవ రాకడను గురించి పాత, క్రొత్త నిబంధన గ్రంథము రెండింటిలో అనేక స్థలములలో స్పష్టముగా వ్రాయబడియున్నది. **"నేను వెళ్లి మీకు స్థలము సిద్ధపరచినయెడల నేనుండు స్థలములో మీరును ఉండు లాగున మరల వచ్చి నాయొద్ద నుండుటకు మిమ్మును తీసి కొని పోవుదును."** (యోహాను 14:3) అనెను.



మనము ఒBసారి మరణించుట మరలా న్యాయతీర్పు పొందుకొనుటకును దేవుని ద్వారా నియమించబడినది. యేసు ఈ భూమిని న్యాయము తీర్చుటకు వచ్చును అనేదానిని హనోకు మొదటి ప్రవక్త వరకు, క్రొత్త నిబంధన అపోస్తలులు పౌలు, పేతురు మరియు యోహాను స్పష్టముగా చెప్పియున్నారు. **"నోవహు దినములు ఏలాగుండెనో మనుష్యకుమారుని రాకడయును ఆలాగే ఉండును."** (మత్తయి 24:37). నోవహు కాలములో ప్రజలు తిని త్రాగి తమ్మును మనసుకు వచ్చిన విధంగా, విచక్షణారహితులుగా ఉన్నారు. భూమి న్యాయం తీర్చబడును అని చెప్పినప్పుడు, ప్రతి యొక్కరు వినలేదు. కాని ఒకరోజు జలప్రయము వచ్చి అందరిని తీసుకొని వెళ్ళిపోయింది. అదే విధంగా యేసు క్రీస్తు యొక్క రాకడ కూడ ఉండును. నేడు రాకడ యొక్క సందేశములు ఎన్ని చెప్పబడినను, ప్రజలు దానిని అంగికరించుటకు మనస్సు లేకుండా ఉన్నారు. కాబట్టి మీరు హెచ్చరికతో ఉండుటకు మనస్సునిచ్చి ఆయన యొక్క రాకడకు సిద్ధపడవలెను.

నేడు మన కన్నుల యెదుట జరుగుచున్న యుద్ధములు యుద్ధముల యొక్క సందేశములు యేసయ్య యొక్క రాకడను స్పష్టముగా మనకు తెలియజేయుచున్నది. లోతు యొక్క రోజులలో ఉండిన సొదొమ గొమొర్రా పాపములు, అన్యాయములు అక్రమములు నేడు ప్రపంచం మొత్తము అభివృద్ధి చెందుచున్నది. నాడు ప్రభువుకు భయపడి పరిశుద్ధత కలిగిన జీవితము జీవించినవారు కొందరు మాత్రమే. నేటికి అలాగే ఉన్నది. మీ చుట్టూ ఉండే ప్రజలు ఎటువంటి పాపములో చిక్కుకొనియున్నారు. మీరు

పాపము చేయకుండునట్లు హెచ్చరిక కలిగినవారిగా ఉండి యేసయ్య యొక్క రాకడకు సిద్ధపడండి. **“ఆ దినమైనను గడియయైనను మీకు తెలియదు గనుక మెలకువగా ఉండుడి.”** (మత్తయి 25:13) అని లేఖనము చెప్పుచున్నది. క్రీస్తు యొక్క రెండవ రాకడలో ఆయనను ఎరుగనివారు మరియు ఎరిగియుండి కూడ ఎరుగనివారుగా ఉండేవారు న్యాయతీర్పు రోజున కలతచెందెదరు. భయము దిగులు వారిని ఆవహించును. యేసయ్య యొక్క రక్తముచేత శుద్ధిచేయబడిన, వారి యొక్క వాక్యములను లోబడిన. ఆయన రాకడకు లోబడియున్నవారో ప్రభువు యొక్క న్యాయతీర్పు రోజుని గురించి భయపడరు. యేసయ్య యొక్క రాకడను సంతోషముతో అంగీకరించెదరు.



నేడు చూచుచున్న ప్రపంచం ఒక రోజు అగ్ని జ్వాలకు లోనయి అప్పగించబడును. “లోకమును దాని ఆశయు గతించిపోవుచున్నవి గాని, దేవుని చిత్తమును జరిగించువాడు నిరంతరమును నిలుచును. చిన్నపిల్లలారా, యిది కడవరి గడియ. క్రీస్తు విరోధి వచ్చునని వింటిరి గదా ఇప్పుడును అనేకులైన క్రీస్తు విరోధులు బయలుదేరియున్నారు; ఇది కడవరి గడియ అని దీనిచేత తెలిసికొనుచున్నాము. వారు మనలోనుండి బయలువెళ్లిరి గాని వారు మన సంబంధులు కారు; వారు మన సంబంధులై6 మనతోకూడ నిలిచియుందురు; అయి6 వారందరు మన సంబంధులు కారని ప్రత్యక్ష పరచబడునట్లువారు బయలువెళ్లిరి. అయి6 మీ రు పరిశుద్ధునివలన అభిషేకము పొందినవారు గనుక సమస్తమును ఎరుగుదురు.” **(1 యోహాను 2:17-20)**. కాలమును ఎరిగి పరిశుద్ధముగా జీవించుటకు అప్పగించుకొనవలెను. ఏలయనగా యేసయ్య యొక్క రాకడకు ముందుగా అయన చెప్పిన సమస్త ప్రవచనములు మిక్కిలి స్పష్టముగా నెరవేరుచున్నది.

లూకా 21:36వ వాక్యములో **“కాబట్టి మీరు జరుగబోవు వీటినెల్లను తప్పించుకొని, మనుష్య కుమారుని యెదుట నిలువబడుటకు శక్తిగల వారగునట్లు కొన్ని ప్రాచీన ప్రతులలో-పాత్రులని యెంచబడునట్లు అని పాఠాంతరము. ఎల్లప్పుడును ప్రార్థన చేయుచు మెలకువగా ఉండుడని చెప్పెను.”** అని యేసు చెప్పియున్నారు. ప్రార్థన చెయ్యకుండా జీవించుచుండినట్లయి6 దేవు ని యొక్క రాకడలో మనము చేయివిడువబడెదము. కాబట్టి ఆత్మలో మెలకువకలిగిన వారిగా మన చుట్టు జరిగే కార్యములను పరిశీలించి లేఖనమునకు సరిపోల్చి ప్రార్థించవలెను. ఒక రోజుకి 5 నిమిషములు కూడ ప్రార్థన చెయ్యని క్రైస్తవులు అనేకులు ఉన్నారు. ప్రభువు జీవించేటప్పుడు బూర ధ్వనికి; ఆయన తమ యొక్క దూతలతో వచ్చును. అప్పుడు దేవుని ప్రజలు కొనిపోబడెదరు, ప్రార్థించనివారు చేయివిడువబడెదరు. ప్రభువు యొక్క రాకడలో కనబడవలెనంటే. పాపమునకు తప్పించుకొని జీవించవలెనంటే, మెలకువగా ఉండి ప్రార్థించవలెను. ప్రార్థించని క్రైస్తవులు చేయివిడువబడెదరు. మీరు ఎన్ని లక్షలు సేవకొరకు ఇచ్చినను ప్రార్థించనట్లయి6 రాకడలో కనబడుటB సాధ్యపడదు. రాకడలో సూచనలు ఇక తీవ్రంగా కనబడును. ఆయన తలుపు నొద్ద నిలిచియున్నారు. ఇక కాలము చెల్లదు. రాకడకు సిద్ధపడండి.

**నాకు ప్రియమైన యవ్వనస్థులారా! పాపము నిండిన ప్రపంచములో మీరు మునిగి, పరిశుద్ధ జీవితమును కోల్పోయి ప్రార్థనను మరచి దేవునిని వదిలి తొలగి మీ యొక్క నిత్య జీవితమును కోల్పోవుటకు ప్రార్థించుచున్నారా? లేదా, “ఇదిగో త్వరగా వచ్చుచున్నాను. వాని వాని క్రియచొప్పున ప్రతివానికిచ్చుటకు నేను సిద్ధపరచిన జీతము నాయొద్ద ఉన్నది.” (ప్రకటన. 22:12) అని వాగ్దానము చేసిన యేసయ్యాను కలుసుకొనుటకు జాగ్రత్తగా ఉండండి, ప్రార్థించి పరిశుద్ధ జీవితమును జీవించబోవుచున్నారా? అనే దానిని నేడే నిర్ణయించుకొనండి. “వచ్చెదను అని చెప్పినవారు, త్వరగా వచ్చుచున్నారు.”!**


# అద్భుతము జరుగును! చేదు మధురమగును!

ఒక సారి ఒక సహోదరి నన్ను కలిసి, ప్రార్థించుటకు వచ్చారు. ఏమి విషయము కొరకు ప్రార్థించవలెను అని అడిగినప్పుడు, "ప్రభువు నన్ను చేర్చుకొనునట్లు నా కొరకు ప్రార్థించండి" అని కన్నీటితో చెప్పారు. దిగ్భ్రాంతితో 'ఎందుకు' అని వారివద్ద అడిగాను, "నా సమస్యలను నేను తట్టుకోలేక పోవుచున్నాను! నాకు జీవితమే నచ్చలేదు! నేను మరణించినట్లయితే మంచిది!" అని వేదనతో చెప్పారు.

అందుకు సహోదరి యొక్క హృదయము గాయపడి, తన జీవితమును గురించిన ఒక చేదు అనుభవము వారిలో ఉన్నది. "మనల్ని సృజించిన ప్రభువు, మనల్ని పైకి చేర్చుకునే వారు కాదు! మన యొక్క జీవితములో కనబడే చేదులను మధురముగా మార్చేవారు" అని వారికి ఆదరణ చెప్పి ప్రార్థించి పంపాను. నేడు మీరు కూడా, "జీవితము చెదరిపోయినది, జీవించుట కన్నా మరణించెదము" అని తలంచి కలతచెందుచున్నారా? "ఎందుకు నాకు మాత్రము ఇలా జరుగుచున్నది. ఎందుకు నేను జీవించవలెను" అని పలు రకాలైన ప్రశ్నలు మీ హృదయములో లేచుచున్నది? కలతచెందకుడి, మీకు ఒక అద్భుతము జరుగును! మీ యొక్క చేదు మధురమగును! చేదైన మీ జీవితము, మధురముగా మారును!

"ఎలా మారును" అని తలంచుచున్నారా?" ఇన్ని రోజులు మారకుండా, ఇక మీదట మారబోవుచున్నారా," నేడు సందేహించుచున్నారా? **"ఐగుప్తుదేశములోనుండి నీవు వచ్చినప్పుడు జరిగినట్టుగా నేను జనులకు అద్భుతములను కనుపరతును."** (మీకా 7:15) అని ప్రభువు మీకు అనుగ్రహించిన వాగ్దానమును తలంచుకొనండి. మీ సమస్య ఏదైనను సరే, దానిని మార్చుటకు, మిమ్మల్ని విడుదలచేయుటకు, మిమ్మల్ని నడిపించుటకు, ఆటంకములను మార్చుటకు, మీ యొక్క అవసరతలను తీర్చుటకు, ఆయన అద్భుతములను చేయును! ఇశ్రాయేలు ప్రజలు, ఐగుప్తు దేశమునుంచి నడిపించినప్పుడు, ఎటువంటి అద్భుతములను వారి మధ్యలో చేసెను, అదే విధంగా అద్భుతములను మీకు చేయును!

## చేదు



" మోషే ఎఱ్ఱసముద్రమునుండి జనులను సాగచేయగా వారు షూరు అరణ్యములోనికి వెళ్లి దానిలో మూడుదినములు నడిచిరి; అచ్చట వారికి నీళ్లు దొరకలేదు. అంతలో వారు మారాకు చేరిరి. మారా నీళ్లు చేదైనవి గనుక వారు ఆ నీళ్లు త్రాగలేకపోయిరి. అందువలన దానికి మారా అనగా, చేదు. అను పేరు కలిగెను. ప్రజలు– మేమేమి త్రాగుదుమని మోషేమీద సణగు కొనగా అతడు యెహోవాకు మొఱపెట్టెను. అంతట యెహోవా అతనికి ఒక చెట్టును చూపెను. అది ఆ నీళ్లలో వేసిన తరువాత నీళ్లు మధురము లాయెను. అక్కడ ఆయన వారికి కట్టడను విధిని నిర్ణయించి, అక్కడ వారిని పరీక్షించి," (నిర్గమ 15:22-25). దేవుని ప్రజలు ఎర్రసముద్రము దాటుకొని, మూడు రోజులు సుమారు 3 లక్షల మంది ఎడారిలో నీళ్ళు లేకుండా దాహముతో నడిచారు. ఇందులో, 'చిన్నారులు, యవ్వనస్థులు, వృద్ధులు' అని అందరు ఉన్నారు. 'గర్భముతో నడుచుట' అనేది ఎంత వేదనకరమైన ఒక విషయము. మనస్సు, శరీరము సొమ్మసిల్లిపోవును. చిన్న పిల్లలు, "అమ్మా దాహం వేయుచున్నది నీళ్ళు కావాలి" అని అడిగేటప్పుడంతా, కన్నవారు ఎంత వేదన పడియుండెదరు! మూడు రోజులు వేదనతోను, దాహముతోను నడిచారు, "మారా" అనే స్థలమునకు వచ్చినప్పుడు, అక్కడ ఒక నీటి బుగ్గను చూశారు! నీటిని చూసినవెంటనే వారు ఎంత సంతోషించియుండెదరు!

"మూడు రోజులుగా వేదనకు ఒక ముగింపు వచ్చింది! ప్రభువు మనకు త్రాగేనీటినిచ్చారు" అని చెప్పి, మిక్కిలి సంతోషించియుండెదరు. కాని మిక్కిలి ఆశతో వెళ్ళి నీటిని Mసిటలో త్రాగినప్పుడు, ఆ నీళ్ళు చేదుగా ఉండినది! వారు ఆ నీటిని త్రాగుటకు సాధ్యపడలేదు. చేదు! అది, దాహమును తీర్చే నీటిగా లేదు. పెద్ద ఏమార్పు! దాహము తీర్చే నీరు అని



ఎదురుచూసినట్లయి6 , చేదైన నీరు! మంచిని ఎదురుచూసినట్లయి6 కీ డు కలుగుచున్నది! మన యొక్క జీవితములో, మనము ఎదుర్కొనే ఏమార్పులు మనకు చేదుని తీసుకొని వచ్చుచున్నది. "నేను ఎదురుచూసినట్లుగా నా జీవితము స్థిరపడలేదు. నేను ఎదురుచూసినట్లుగా నాకు ఉMృగము స్థిరపడలేదు, నేను ఎదురుచూసినట్లుగా ఏమి, నాకు జరుగలేదు అని" అని ఏమార్పు...!

ఏమార్పు. జీవితము మీద ఒక వ్యతిరేకతను తీసుకొనివచ్చును. కొందరు, ఇందువలన తప్పుడైన నిర్ణయముతో, తమ్మును తాము మోసము చేసుకుంటున్నారు. అది, మూర్ఖత్వమైన ఒక నిర్ణయము! ఆత్మహత్య చేసుకొనుటవలన, సమస్య తీర్చబడుటలేదు. ఆత్మహత్య చేసుకొనుటవలన, నరకములో పాలుపంచుకొనెదరు! అందువల్లనే, ఆత్మహత్య చేసుకొనుటకొరకైన ప్రేరేపణను సాతాను కలిగించుచున్నాడు. చేదైన పరిస్థితిని మార్చుటకు అద్భుతము చేసే ప్రభువు తోడున్నారు. త్రాగుటB సాధ్యపడని చేదైన నీటిని మధురముగా మార్చి ఒక పెద్ద అద్భుతమును ప్రభువు నాడు చేశారు. మీకు అదే విధమైన అద్భుతమును నేడు ఆయన చేయును! యవ్వనస్థుడు కళాశాలలో చదువుచున్న సమయం, అతని యొక్క ఇంట్లో, చదువులో కలిగిన సమస్యవలన ఆయన మిక్కిలి గాయపడి అతని యొక్క జీవితము మిక్కిలి చెదరిపోయినది. తాను కలిగియున్న అన్ని అన్నింటిలోను, "జీవితము వ్యర్థము! జీవించుట మూర్ఖత్వము!" అని వ్రాసియున్నాడు. తన యొక్క ఇంటి గదిలో గోడమీదంతా ఇలాగంతా వ్రాసియున్నాడు. అతనికి జీవించుటకు ఇష్టము లేదు, "మరణించినట్లయి6 మంచిది" అని తలంచాడు.

ఒక రోజు సాయంత్రం సమయం, "ఈ రోజు రాత్రి ఆత్మహత్య చేసుకొని మరణించవలెను" అని నిర్ణయించుకున్నాడు. ఆ సమయములో, అతనితో చదువుచున్న ఇద్దరు స్నేహితులు, అతనిని చూచుటకు వచ్చారు. అప్పుడు వారు అతనిని చూసి, "మేము ప్రార్థించబోవుచున్నాము, నీవు కూడ మాతో వస్తావా"? అని అడిగారు అప్పుడు, "నేను ఒక క్రైస్తవుడిని కాను" అని అతను ఆలోచించాడు. "సరే, చివరిగా వీరితో ఎలాగ ప్రార్థిస్తారో, అని ఒకసారి చూసేసి, చనిపోదామే!" అని తలంచినవానిగా వారితో వెళ్ళాడు. "వారు ఒక క్రైస్తవ ఆలయమునకు వెళ్తారు" అని అతను తలంచాడు. కాని వారు, దగ్గరలో ఉన్న ఒక కొండదిగువకు వెళ్ళి, అక్కడున్న ఒక పారమీద మోకరిల్లారు. అక్కడే ఒక సిలువ కూడ లేదు, క్రైస్తవులకు తగిన ఒక గుర్తు కూడ లేదు. "ఇక్కడ ఎలా దేవుడిని మ్రొక్కుతారు" అని తలంచాడు. అయినను, వారికి దగ్గరలో అతను కూర్చొని, వారు ప్రార్థన చేయుటను గమనించసాగాడు. వారు యేసయ్యను, "నాన్నా..." తండ్రి పిలిచి, 'ఒక తండ్రివద్ద బిడ్డ మాట్లాడుచున్నట్లుగా మాట్లాడారు.

"దేవుడిని, "నాన్నా" అని పిలవవచ్చునా! ఆయనతో మనము మాట్లాడవచ్చును!" అని అతను ఆశ్చర్యముతో వారిని చూస్తుండినప్పుడు, యేసు క్రీస్తు అతనిని కమ్ముకున్నారు. తనకు తెలియకుండా అతడు మోకరిల్లి. యేసు క్రీస్తుతో మాట్లాడుటకు ప్రారంభించాడు. మిక్కిలి కన్నీటితో ఏడ్చి, తన జీవితపు చేదుని ఆయనవద్ద అతను చెప్పాడు. యేసు క్రీస్తు అతనిని ముట్టెను. అతని యొక్క హృదయమునుంచి చేదునంతా మార్చి, ఒక సంతోషము, ఒక ఆదరణ, ఒక నమ్మకము హృదయమును నింపబడినది. జీవితములో ఉండిన చేదు మధురముగా మార్చబడినది! తరువాత కాలములో అతను ఒక సేవకునిగా మార్చబడి, విస్తారమైన ప్రజలకు యేసు క్రీస్తు యొక్క ఆదరణను ప్రసంగించారు. మీ జీవితములోను చేదును, యేసు మధురముగా మార్చును! అందుకొరB వారు ఆయన అద్భుతములను చేసెను!


సరే... ఈ అద్భుతములను పొందుకొనుట ఎలా?

## చెట్టువైపు చూడండి!

అతడు యెహోవాకు మొఱపెట్టెను. అంతట యెహోవా అతనికి ఒక చెట్టును చూపెను. అది ఆ నీళ్లలో వేసిన తరువాత నీళ్లు మధురము లాయెను. అక్కడ ఆయన వారికి కట్టడను విధిని నిర్ణయించి, అక్కడ వారిని పరీక్షించి, (నిర్గమ. 15:25). చేదును మార్చతగిన శక్తి ఆ చెట్టునకు ఉండెను. ఆ చెట్టు, ఆ చేదును నీటికి దగ్గరలోనే ఉండినది. మోషే ఆ చెట్టు వైపు చూచెను! దానిని నరికి, ఆ నీటిలో వేసెను! అద్భుతము జరిగినది! మీ జీవితములో చేదుని మార్చతగిన చెట్టు మీ దగ్గరలోనే ఉన్నది. ఆ చెట్టు వైపు చూడండి, మీ చేదు మారును! అదే యేసు క్రీస్తు రక్తం చిందించి మరణించిన, 'సిలువ చెట్టు' యేసు క్రీస్తుయొక్క సిలువను చూడండి, మీ చేదులు మధురముగా మారును!

## దీనిని చదువుచున్న ప్రియమైన స్నేహితులారా...!

మీ జీ     వితములోను చేదైన అనుభవములు కలిగేటప్పుడు, మీరు కూడ యేసు క్రీస్తు వైపు చూడండి. మీ యొక్క చేదు మధురముగా మారును! మీ కొరకు, మీ జీవితములో ఉన్నటువంటి, చేదు విషయాలను చూడండి, ప్రభువైన యేసు క్రీస్తు సిలువలో చేదుని రుచి చూడండి. నేడు, మీకు జీవితము చేదైనదా? "ఎందుకు ఇలా జీవించవలెను" దీనికన్నా మరణించినట్లయి6 మంచి అని తలంచుచున్నామా? సిలువ వైపు చూడండి! అక్కడే మీకు సమాధానము లభించును! సిలువలో వ్రేలాడిన యేసు క్రీస్తుని చూడండి! ఆయన మీ చేదుని మధురముకావించును! ఆయన వద్ద మీ యొక్క సమస్యలను చెప్పండి! మనస్సు తెరచి ఆయనతో మాట్లాడండి. మీ యొక్క వేదనలన్నిటిని ఆయనే అర్థం చేసుకొనగలడు. ఆయన ద్వారానే మీ యొక్క దుఃఖమును అర్థం చేసుకొనగలడు!



# నేను ఒక ప్రార్థన వీరుడిని

## యేసయ్య యొక్క ప్రార్థన జీవితము

పరలోకమునకు తండ్రికి సమకాళికుడిగా ఉండిన యేసు క్రీస్తు, భూమి మీద మనుష్యరూపముగా వచ్చినప్పుడు, సమస్త సమయములో తమ తండ్రిని ప్రార్థించేవానిగా ఉన్నారు. ఆయన మనకు సమస్త విషయములో మాదిరిగా ఉండినట్లుగా, ప్రార్థనలో ఒక చక్కని మాదిరిని చూపించి వెళ్ళారు.

తన యొక్క ప్రార్థన జీవితములో యేసు క్రీస్తు ఎలా మనకు మాదిరిని ఉంచి వెళ్ళారు అనేదానిని తెలుసుకొనుటకు యేసు ఎలాగయి6  ప్రార్థించారో అనేదానిని ఈ భాగములో మనము చూద్దాం.

### 1. సాయంత్ర ప్రార్థన

**"ఆయన ఆ జనసమూహములను పంపివేసి, ప్రార్థనచేయుటకు ఏకాంతముగా కొండయెక్కి పోయి, సాయంకాలమైనప్పుడు ఒంటరిగా ఉండెను."** (మత్తయి 14:23).

యేసు పగటిపూటంతా ప్రజల మధ్యలో నడిచి తిరిగి పరిచర్య చేసినకూడ కొన్ని సందర్భాలలో ఏకాంతాన్ని ఎన్నుకొని, తండ్రితో లోతుగా ఐక్యతతో ప్రార్థించారు. ఇది మనకు ఒక మాదిరి.

### 2. వేకువజాము ప్రార్థన

**"ఆయన పెందలకడనే లేచి యింకను చాలా చీకటి యుండగానే బయలుదేరి, అరణ్యప్రదేశమునకు వెళ్లి, అక్కడ ప్రార్థన చేయుచుండెను."** (మార్కు 1:35).

నన్ను ప్రేమించువారిని నేను ప్రేమించుచున్నాను నన్ను జాగ్రత్తగా వెదకువారు నన్ను కనుగొందురు. (**సామెతలు. 8:17**) అనే వాక్యమునకు లోబడి యేసు వేకువజామున తండ్రితో సంచరించుటను అలవాటు కలిగియున్నారు.

### 3. సంపూర్ణ రాత్రి ప్రార్థన


**"ఆ దినములయందు ఆయన ప్రార్థన చేయుటకు కొండకు వెళ్లి, దేవుని ప్రార్థించుటయందు రాత్రి గడిపెను."** (లూకా 6:12).

12 శిష్యులను ఎన్నుకొనుటకు ముందు యేసు సంపూర్ణ రాత్రి ప్రార్థన చేశారు. ముఖ్యమైన నిర్ణయాలను తీసుకొనుటకు ముందు ప్రార్థన చాలా అవసరము అనేదానిని ఇది చూపించుచున్నది.

### 4. కొండమీద ప్రార్థన

**"ఆయన వారిని వీడుకొలిపి, ప్రార్థనచేయుటకు కొండకు వెళ్లెను."** (మార్కు 6:46).

అయిదువేల మందికి ఆహారమునందించి తరువాత ఇంత పెద్ద అద్భుతం, మన ద్వారా జరిగిందే అని యేసు తృప్తి చెందలేదు, ఏకాంతాన్ని వెదకి కొండమీద ప్రార్థన చేశారు. ఏకాంతం, దేవునితో గల లోతైన సంబంధమును నొక్కిచెబుతుంది.



## 5. అరణ్యములో ప్రార్థన

**"ఆయన ప్రార్థన చేయుటకు అరణ్యములోనికి వెళ్లుచుండెను."** (లూకా 5:16).

సాతాను యొక్క శోధనలను ఎదుర్కొనుటకు ముందు, 40 రోజులు ఉపవాసముతో ప్రార్థించారు. ఏకాంతములో ప్రార్థన చేయుట ద్వారా దేవునివద్దనుంచి శక్తిని పొందుకొన్నారు.

## 6. శిష్యులతో ప్రార్థన

**"ఒకప్పుడాయన ఒంటరిగా ప్రార్థన చేయుచుండగా…"** (లూకా 9:18).

సిలువకు వెళ్ళేందుకు ముందు, ప్రధాన యాజక ప్రార్థనలో, తమ శిష్యులకొరకు ప్రార్థించారు. వారితో ప్రార్థించుట ద్వారా, వారి యొక్క విశ్వాసము స్థిరపరచబడవలెనని వేడుకొన్నారు.

## 7. ఆతృతకలిగిన ప్రార్థన

**"ఆయన వేదనపడి మరింత ఆతురముగా ప్రార్థన చేయగా ఆయన చెమట, నేల పడుచున్న గొప్ప రక్త బిందువులవలె ఆయెను."** (లూకా 22:44).

గెత్సెమనే తోటలో, తాము పొందుబోవు సిలువయొక్క వేదనను ముందుంచుకున్నప్పుడు, తండ్రి చిత్తమునకు లోబడే మనస్సుతో ప్రార్థించెను.

## 8. పట్టువదలని ప్రార్థన

**"మరల రెండవమారు వెళ్లి నా తండ్రీ, నేను దీనిని త్రాగితేనే గాని యిది నా యొద్దనుండి తొలగిపోవుట సాధ్యముకానియెడల, నీ చిత్తమే సిద్ధించు గాక అని ప్రార్థించి. ఆయన వారిని మరల విడిచి వెళ్లి, ఆ మాటలే చెప్పుచు మూడవ మారు ప్రార్థనచేసెను."** (మత్తయి. 26:42,44).

ఈ భాగములో ఒB విషయముకొరకు 3 సార్లు యేసు ప్రార్థించుటను చూచుచున్నాము. దీని ద్వారా ఒక విషయముకొరకు మరలా ప్రార్థన చేయుట దేవుని చిత్తమునకు మనల్ని అప్పగించుకొనుట కొరకు సూచన అని యేసు చూపించారు.

## 9. సాగిలపడి ప్రార్థించుట

**"కొంత దూరము వెళ్లి, సాగిలపడిU నా తండ్రీ, సాధ్యమైతే ఈ గిన్నె నాయొద్దనుండి తొలగి పోనిమ్ము, అయినను నా యిష్టప్రకారము కాదు నీ చిత్త ప్రకారమే కానిమ్మని ప్రార్థించెను."** (మత్తయి 26:39).

ఇక్కడ, ఆయన తమ స్వంత ఇష్టము కన్నా తండ్రి యొక్క చిత్తమును నెరవేర్చుటకు తనను పూర్తిగా విధంగా సాష్టాంగపడి తమ్మును తగ్గించుకొనే మనస్సును తెలియజేశారు.

## 10. కన్నీటితోను బిగ్గరగా శబ్దముతో ప్రార్థించుట

**"శరీరధారియైయున్న దినములలో మహా రోదనముతోను కన్నీళ్లతోను, తన్ను మరణమునుండి రక్షింపగలవానికి ప్రార్థనలను యాచనలను సమర్పించి, భయభక్తులుకలిగి యున్నందున ఆయన అంగీకరింపబడెను."** (హెబ్రీ. 5:7). లాజరు యొక్క మరణమును, యెరూషలెము యొక్క నాశనము గురించి ఎరిగియుండినను, యేసు కన్నీటితో ప్రార్థించారు.

**ప్రియమైన యవ్వనస్థులారా…! యేసయ్యా యొక్క జీవితమును మనము గమనించినట్లయితే, ఆయన పరిచర్య యొక్క రహస్యం ప్రార్థన జీవితమే అని మనకు అర్థమగుచున్నది ఆయన ప్రజల కూడికలలో ప్రసంగించెను. అద్భుతములను చేశారు. వేలకొలదిమందికి ఆహారమునందించారు – అయ్యినను. సమస్తమును తండ్రి యొక్క చిత్తము చొప్పునే చేయుటకు. ఆయనతో సంబంధము కలిగిన వారితో ఎదుగుటకు తన యొక్క ప్రాధనమైన సమయమును కేటాయించారు.**

☞ అంత్యకాల ఉజ్జీవములో నిలబడే యవ్వనస్థుడా నీకు ఒక సవాల్ !

☞ వేకువజామున ఫోన్ తీసేముందు, దేవునిని ఆశ్రయిస్తావా?

☞ ముఖ్యమైన నిర్ణయములను తీసుకొనుటకు ముందు, సంపూర్ణ రాత్రి ప్రార్థించుటకు సిద్ధమా?

☞ నీ యొక్క వ్యాకులతను కన్నీటిని ప్రార్థనగా మార్చును?

☞ ఏకాంతములో దేవునితో మాట్లాడే అలవాటుని అలవరచుకొనెదవా?

**"ఆయన మరల శిష్యులయొద్దకు వచ్చి, వారు నిద్రించుట చూచి ఒక గడియయైనను నాతో కూడ మేల్కొనియుండలేరా?" (మత్తయి 26:40) అని శిష్యులను చూసుకున్నారు, నేడు ఆ ప్రశ్న నిన్ను నన్ను వెదకి వచ్చుచున్నది, నేటినుంచి నీ ప్రార్థన జీవితమును ఒక క్రొత్త స్థతికి హెbృం చుటకు నిన్ను అప్పగించుకొను,**

☞ నీ గదిని ప్రార్థన గదిగా మార్చు.

☞ నీ ఏకాంతమును దేవునితో సంబందం కలిగిన ప్రార్థనగా మార్చు.

☞ నీ కన్నీటిని శక్తివంతమైన ప్రార్థనగా మార్చు.

అప్పుడు, నీవు యేసయ్యా వలే దేవుని చిత్తములో దృఢముగా నిలబడేవానిగా, దేవుని యొక్క బలముతో జీవించేవానిగా ఉండెదవు.!!



# యాజకత్వ గుడారము తుమ్మ చెట్టు

(తుమ్మ కొమ్మలు) యాజకత్వ గుడారమును నిర్మించుటకు తుమ్మ చెట్టుని మాత్రమే ప్రభువు యోగించమన్నారు.

యాజకత్వ గుడారము ప్రభువు నివాసము చేయుటకును, యాజకులు దేవునికొరకు పరిచర్య చేయుటకును ఏర్పరచబడినవారు. యాజకత్వ గుడారము యాజకులు ప్రభువుకు చెందిన వారు. యాజకత్వ గుడారమును ఎలా నిర్మించుట, దేని ద్వారా చెయ్యాలి, అనే దానిని ఆధారము చేసుకొనవలెనని ప్రభువే మోషేకు ఆజ్ఞాపించారు. యాజకత్వ గుడారము నిర్మించుటకు వినియోగించిన కొన్ని వస్తువులను గురించి వాటి యొక్క లక్షణాలను గురించి ఈ నెల మనము చూడబోవుచున్నాము.

నిర్గమ. 37,38వ అధ్యాయములలో చదివేటప్పుడు తుమ్మ చెట్టుతో నిబంధన మందసము, మేజ, మోత కర్ర, వాకిలి వద్ద నిలువబెట్టే పలకలు, స్తంభములు, బలిపీఠము మరియు దూపపీఠము చేసెను. తుమ్మ చెట్టుతో ఒక వస్తువు చేసినట్లయి6 అది 4000 అలా గే ఉంటుంది. పురుగు లేదా త్రుప్పు పట్టదు.

తుమ్మ చెట్టు 12 అడుగుల ఎదగగలది. ఇది చెట్టు ఆకులు, కొమ్మలు, మ్రాను అని భాగములలోను ముళ్ళు ఉండును. సాధారణమైన ముండ్లు కాదు, ఒక ముళ్ళు సగం అడుగు ఉంటుంది. ముండ్లే చెట్టు పొడిచి చింపుటకు ప్రారంభించును. అరణ్యములో నీళ్ళు కొంచెం లభించును. చీల్చేటప్పుడు అది కూడ ద్రవముగానే బయటికి వచ్చును. కాబట్టి తన ప్రాణమును కాపాడుకొనుటకు తనను తాను కోసుకొనుటకు ప్రారంభించును. తరువాత ఘట్టిగా మారి కఠిణమైనదిగా మారును. ముండ్లు విరిగిన స్థాయికి చెట్టు strongగా మారును.

ఈ ముండ్ల చెట్టువలే మీ యొక్క జీవితములో ఇక్కట్లు, శ్రమలు ఆశీర్వాదములేని శాపకరమైన స్థితిలో మీ యొక్క జీవితము ఉన్నదా? సొమ్మసిల్లిపోకుడి. ప్రభువు మిమ్మల్ని తమకొరకు విశేషముగా ఉపయోగించబోవుచున్నాడు.

యాజక గుడారము యొక్క పనిముట్లకు బంగారము వెండి, ఇత్తడి వంటి వాటిని వినియోగించబడినది.

## బంగారు

వాకిలి లోపల గల పనిముట్లకు మాత్రమే ముఖ్యముగా వినియోగించబడిన బంగారు, ఒక టన్నుకు కొంచెం అధికముగా ప్రజలద్వారా ఇవ్వబడింది. మట్టితో మట్టిగా ఉండిన బంగారమును భూమి నుంచి తీసిన లేపనమును తీసి శుభ్రపరచి అగ్నిచేత కరిగించి తీయుటే బంగారమవుతుంది.



బంగారు – పరిశుద్ధత, శుభ్రమైన పరిస్థితిని సూచించుచున్నది. అపరిశుభ్రతను తొలగించిన పరిశుద్ధమైనది మాత్రమే దేవుని సేవకు వినియోగించగలము.

## మేలిమి బంగారు

బంగారము కన్నా మేలిమి బంగారము ఎక్కువ విలువైనది. కాబట్టి దేవుడు మేలిమి బంగారుతో నిబంధన మందసము, కారుణ్యాపీడము, కెరూబులు, దీపవృక్షము, దూపకలసములు, బూడిద తీయు పాత్ర, స్తంబము, తట్ట, గిన్నెలు, పానబలి కరములు, కత్తెర వంటివి చేయమన్నారు.

బంగారమును 1500డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలో మరలా 2 సార్లు కరిగించెదరు. ఇది కరిగేటప్పుడు తీసినది, మరలా





మరలా ఉంచెదరు. దేవుడు మనల్ని బంగారుగా కాదు, మేలిమి బంగారుగా మార్చుటకు కోరుచున్నందువలన మన జీవితములో, పరిచర్యలో మరలా మరలా శ్రమలు, ఉపద్రవములు అనుమతించుచున్నారు. కలతచెందకుడి, శక్తికి మించి శోధింపనియ్యడు.

## సముద్రవత్సల తోళ్లు

నిర్గమకాండము 26:14 సముద్రవత్సల తోళ్ళు వాకిలి యొక్క పైకప్పును భద్రతకొరకు వేయబడినది. దాని గుండా ఒక నీటిచుక్క కూడా వెళ్ళదు. ఇది డాల్ఫిన్ యొక్క చర్మము యొక్క లోపలి భాగము. అది చాలా అసహ్యకరంగా ఉంటుంది. దీని లాగానే మనల్ని కాపాడుటకు యేసయ్య సిలువలో అన్ని చెడి యుండెను. ఆయనకు అందములేదు, సౌందర్యములేదు (యెషయా 52:14). మనకు ఎటువంటి దుష్ప్రభావము కలుగకుండునట్లు యేసు మనకొరకు శ్రమపడ్డారు.

## నీల ధూమ్ర మరియు రక్తవర్ణముకలిగిన దారము

ఎఱ్ఱసముద్రములో ఉండిన నత్త అతిచిన్న జీవచరము. లేత మరియు ముదిరిన నత్తలను నీటిలో వేసి ఉడికించినప్పుడు, దీని రంగు నీటిలో దిగును. లేత నత్త నీల ధూమ్ర రంగును, ముదిరిన నత్త ఎర్రటి రంగును ఇచ్చును. ఇది ఒక అల్పమైన జీవరాసి. చెరువులో నీటి యొక్క శాతం తగ్గినట్లయి6 లేదా ఎ క్కువైన యెడల మరణించును. మనుష్యుల దృష్టియందు అల్పమైనవారు, దేవుని దృష్టియందు అత్యంత వెలకలిగినవారు.

**1 కొరింథీ 1:27,28**

**జ్ఞానులను సిగ్గుపరచుటకు లోకములోనుండు వెఱ్ఱివారిని దేవుడు ఏర్పరచుకొనియున్నాడు. బలవంతులైనవారిని సిగ్గుపరచుటకు లోకములో బలహీనులైనవారిని దేవుడు ఏర్పరచుకొనియున్నాడు. ఎన్నికైనవారిని వ్యర్థము చేయుటకు లోకములో నీచులైనవారిని, తృణీకరింప బడినవారిని, ఎన్నికలేనివారిని దేవుడు ఏర్పరచుకొని యున్నాడు!**

యేసు విడిపించుచున్నాడు

ప్రపంచ ఉజ్జీవ ప్రార్ధన కేంద్రము!

చిత్తూరులో
D.No. 2-1016, Ist Floor,
Kamlambal Street,
Readspet,
Konga Reddy Palli,
Chittoor, A.P., Pin-517001.
Ph: 94877 34603.

హైదరాబాద్ లో
No. 6-3-1090/C/4,
Rajbhavan Road,
Somajiguda,
Hyderabad - 500 082.
Ph: 040-4202 4222 / 81060 72222 / 73309 72020

తిరుపతి లో
D.No- 19/8/112/5, 3rd Floor,
Celect mobile shop building,
Opposite to 'Unlimited' showroom,
Hathiramji Colony,
Tirupathi – 517501
Ph: 94889 38305

సికింద్రాబాదులో
2nd Floor, Kiran Arcade,
100, S. D. Road,
Opp: Minarva Complex,
Secunderabad - 500 003,
Telangana State.
9177835305

Timing: 9:00 A.M. to 7:00 P.M.

దేశం కొరకు ప్రార్ధన చేయండి,
అప్పుడు ప్రభువు మీ దుఃఖమును సంతోషముగా మార్చును.



మిమ్మును ప్రేమతో పిలుచుచున్నవారు,
సహో. మోహన్ సి లాజరస్

# వరకట్నము యొక్క వైపరీత్యము!





Heart Beat



నా యొక్క వయస్సు 30 సంవత్సరములవుచున్నది. నేను ఒక క్రైస్తవ కుటుంబములో పుట్టి పెరిగాను. నా యొక్క 26వ వయస్సునుంచి వరుడిని చూస్తున్నాను. నా యొక్క తల్లిదండ్రులు Business చేయుచున్నారు. మాకు బాగ ఆస్తులు ఉన్నందువలన, మా statusకు తగిన విధంగా అమ్మాయిని చూస్తున్నారు. కాని నేను ఒక యవ్వనస్థుల కూడికకు వెళ్ళినప్పుడు, అక్కడ, "క్రైస్తవులు వరకట్నము తీయకూడదు, ధనము, అందము, విలావసంతము వీటికన్నా, రక్షణానుభవము కలిగిన ప్రార్థించే అమ్మాయి కావలెను" అని ప్రార్థించండి అని చెప్పిన వాక్యమ్ము నా హృదయములో లోతుగా నాటుకున్నది. నేను అక్కడే ఒక నిర్ణయము తీసుకున్నాను. నేను నా తల్లిదండ్రులవద్ద "వరకట్నము తీసుకోనకుండా వివాహము తీసుకొనవలెను, బాహ్య సౌందర్యము కంటే, రక్షించబడి ప్రార్థించే గుణవతియైన అమ్మాయి నిజమైన ఆశీర్వాదకరమైన, నిధి అని, ఆయన తాను దేవుని సలహాను పొందుకొని దేవునికి ఇష్టమైనవిధంగా కుటుంబమును నడిపించుటకు సాధ్యపడుతుంది" అని చెప్పారు. కాని వారు, "అలా వరకట్నము తీసుకొనలేదంటే అబ్బాయికి ఏమి లోపము అని ఊరు చెప్తుంది, మన యొక్క statusకు తీసుకొనుట తప్పు కాదు" అని ఘంటాపదంగా చెప్పేశారు. నా తల్లిదండ్రులు నన్ను అర్థం చేసుకొనుటలేదు అనే చింత, ఇంకా ధనము, status, విలావసంతము అని ప్రతిరోజు వారు ఆలోచించుట నాకు వేదనకరముగా ఉన్నది., నాకు ఏమి చేసేది అని తెలియడం లేదు. నా యొక్క వివాహము ఆటంకపరచబడుతూనే ఉన్నది.

– **రిచర్డ్**, హోసూర్.

ప్రియమైన తమ్ముడు రిచర్డ్. మీ యొక్క వేదన, తీసుకున్న నిర్ణయములో స్థిరంగా నిలిచియుండలేకపోవుచున్నామే అనే చింత నాకు అర్థమవుచున్నది. రిచర్డ్, మీరు తీసుకున్న చక్కటి నిర్ణయము కొరకు దేవుని స్తుతించుచున్నాను.

వివాహము అని చెప్పేటప్పుడు, దేవుడు ఎదురుచూసే విషయము వేరు, మనుష్యులు ఆశించడాలు వేరు, తమ యొక్క చిత్తమును భర్త భార్య ఇద్దరు కలిసి నెరవేర్చెదరు. దేవుడు కోరుకునే యేసయ్య కుటుంబమునకు సాక్ష్యముగా జీవించి, అనేకులకు ఆశీర్వాదకరముగా ఉండెదరు అనేదే దేవుని యొక్క తలంపు. మరియు దేవుని భక్తి కలిగిన సంతతిని పూర్తిగా చేసేవారిగా ఉండెదరు అనేదే దేవుని యొక్క ఆసక్తి. ఈ ప్రణాళికను నెరవేర్చుటకు రక్షించబడిన వధువు, మరియు వరుడు ఇద్దరు కలిసి ప్రార్థించి యేసయ్య యొక్క సహకారముతో కుటుంబ జీవితమును సంతోషముగా జీవించవలెను.



కాని మన సమాజములో అనేక సమయము తప్పుడైన విషయమునకు ప్రాముఖ్యత ఇవ్వబడుచున్నది. మంచి ఉద్యోగము, మంచి జీతము, వసతి కలిగిన కుటుంబము, అందముగా ఉండవలెను, ఇన్ని సవరాళ్ళ నగలు వేయవలెను అని ఎదురుచూస్తున్నారు. ఇవన్ని అవసరము. కాని, కుటుంబమును నిర్మించుటకు ఆవశ్యకత ఏమి అనేదే మరచి ఇలా కొన్ని విషయములకు ప్రాముఖ్యతనివ్వడము వలన, పలు వివాహములు విడాకులతోను, వేరుపడటములోను, పోలీసు శాఖలో, న్యాయస్థానములోను గౌరవ హత్యలు, వరకట్న విషాదములతోనే ముగియుచున్నది.

నేటి వార్తాపత్రికలలోను, టీ.వీ ప్రసారాలలోను వివాహము యొక్క విపత్తులు ప్రతిరోజు వస్తూనే ఉన్నది. బీద, మధ్యతరగతి కుటుంబము అని లేకుండా, బాగ వసతియైన కుటుంబములోను ఈ వరకట్నము అనే మహమ్మారి పలు తెగ అమ్మాయిలను ప్రాణాలను నాశనము చేస్తూనే ఉన్నది.

వరకట్నమును మేము అడగలేదు, వధువు యొక్క కన్నవారు వరునికి ఇస్తున్నారు. ఇంకా ఇచ్చేది వాళ్ళకి గౌరవము అనే ఒక అబద్ధపు ముసుగులో జీవిస్తున్నది మన అబద్ధపు సమాజం. ఒప్పందంతో ఎక్కడం, జాతి నిషేదం, అంటరానితనం వంటి అనేక విషయముల వరుసలో ఈ వరకట్న పాపము మనల్ని ఎప్పుడు వదులును, ఎప్పుడు నాశనం అనేది తెలియడం లేదు. రిచర్డ్, మీ వంటివారు తీసుకునే చక్కటి నిర్ణయము, అనేకులకు ఒక క్రొత్త ప్రారంభముగా ఉండును అని తలంచుచున్నాను.

## మీ యొక్క చక్కని నిర్ణయములో స్థిరంగా నిలిచినట్లయితే ఏమి ఏమి జరుగును:

- ఒక వేళ మీ కుటుంబములో గలవారు, బంధువులు మిమ్మల్ని నిందించవచ్చును, శతృత్వం చూపించవచ్చును. కాని మీ యొక్క ఉన్నతమైన తలంపును చూసి త్వరగా అర్థం చేసుకొని మారుమనస్సు పొందుటకు అవకాశము కలదు.
- మిమ్మల్ని చూసి అనేకులు యవ్వనస్థులు ఇటువంటి ధృఢమైన నిర్ణయము తీసుకొనుటకు సహకరించును. ఇందువలన సమాజమును వదిలి ఈ వరకట్నము అనే రోగమును ఒక శాశ్వత పరిష్కారము కలిగించవచ్చును.
- దీనిని తెలిసిన క్రైస్తవ సమాజము, ఈ పాపపు చర్యనుంచి మిమ్మల్ని కాపాడుటకు అవకాశము కలదు.
- బీద మొదలుకొని ధనవంతులు కుటుంబము వరకు ఈ మహమ్మారివలన పలు యువతులు ప్రభావితమయ్యి, పలు యువతులు యవ్వన వయస్సులోనే మరణించి పోయే అవలక్షణ స్థితి మారి వారి జీవితము మారుటకు అవకాశము కలదు.
- మీ వంటి మారుమనస్సు పొందే యవ్వనస్థులవలన, దేవుడు కోరుచున్న నిర్ణయములు అమలుచేయబడతాయి. భూమి మీద ఉన్నవారు మాత్రము కాదు, పరలోకము కూడ సంతోషించును అనేదాంట్లో ఎటువంటి సందేహము లేదు.

## ఒకవేళ ఈ వరకట్నము కావాలి అని, తల్లిదండ్రులతో చేరి తప్పు చేసినట్లయితే...

- మీరు తీసుకున్న నిర్ణయములో నిలిచియుండలేదే అనే వేదనతో దేవుని యొక్క చిత్తమునకు వ్యతిరేకముగా నడుచుకున్నామే అని తప్పుడు మనస్సాక్షితో జీవించుచుండవలెను.
- యేసు కోరుకునే ఒక జీవితము తోడుకు బదులుగా పాప లోకమును, ధనమును అశాశ్వతమైన పాప సంతోషమును కోరుకునే జీవిత భాగస్వామి రావచ్చును. ఇందువలన కుటుంబములో అనవసరమైన సమస్యలు, సతమతములు కలుగవచ్చును.
- లోకమునకు ప్రాముఖ్యతనిచ్చుటవలన, దేవుని చిత్తమును చేసే కుటుంబముగా లేకుండా, సొంతముగా అన్నిటిని చేసేటప్పుడు, పలు కష్టాలు మరియు బాధలు ఎదుర్కొనుటకు అవకాశము కలదు.

**"మీరు ఈ లోక లేక, ఈ యుగ. మర్యాదను అనుసరింపక, ఉత్తమమును, అనుకూలమును, సంపూర్ణమునై యున్న దేవుని చిత్తమేదో పరీక్షించి తెలిసికొనునట్లు మీ మనస్సు మారి నూతనమగుటవలన రూపాంతరము పొందుడి" (రోమీయులకు 12:2) అనే వాక్యము చొప్పున లోకము వెళ్ళే మార్గమున వెళ్ళకుండా ఆయన యొక్క చిత్తమును తెలుసుకొని, ఆలోచించి పనిచెయ్యండి. మీ యొక్క నిర్ణయము మిక్కిలి ప్రాముఖ్యమైనది. లోకమును అనుసరించి వెళ్తారా? లేదా వ్యతిరేకంగా ఈదుతారా? ముగింపు మీ చేతిలోనే!!! దేవుడు మీతో ఉండి పెద్ద గొప్ప కార్యములను చేయును !!!**

# ప్రార్థించే హస్తముతో

## నవంబరు 2025

1 పిల్లలు తరలించబడుట, హత్యచేయబడుట, దుష్ప్రయోగము చేయబడుట ఆటంకపరచబడునట్లు, వారు భద్రతగా ఉండునట్లు ప్రార్థించుదాం.

2 దేశములో గల ప్రతి యొక్క బిడ్డమీద ప్రభువు యొక్క రక్షణహస్తము చాపబడునట్లు, వారికి వ్యతిరేకముగా క్రియ చేయునట్లు దుర్మార్గులయొక్క హస్తములకు తప్పించబడునట్లును ప్రార్థించుదాం.

3 పిల్లలను తరలించి తప్పుడు విషయములకు ఉపయోగించే దుర్మార్గమైన మనుష్యులు మారుమనస్సు పొందుకొనునట్లును, వారివద్దనుంచి పిల్లలు విడిపించబడుటకును ప్రార్థించుదాం.

4 బీద, దీన మరియు వీధులవెంబడి నివసించే పిల్లలను తమ యొక్క స్వార్థముకొరకు తరలించే దుర్మార్గమైన మనుష్యులను ప్రభువు ముట్టునట్లు భారముతో ప్రార్థించుదాం.

5 చిన్న పిల్లల రక్తమును చిందింపజేయుచున్న దుర్మార్గమైన ఆత్మలయొక్క శక్తులను బంధించబడునట్లు ప్రార్థించుదాం.

6 చిన్న పిల్లలను తరలించి, వ్యాపార వస్తువుగా మార్చునట్లుగా ప్రయత్నించే దుర్మార్గమైన మనుష్యులను ప్రభువు నిర్వీర్యముచేయునట్లు అవమానించబడునట్లు ప్రార్థించుదాం.

7 చిన్నారులు జువెనైల్ పాఠశాలలో నిందితులుగా బానిసగా ఉండే పిల్లలు మారుమనస్సు పొంది బయటికి వచ్చుటకును, వారి యొక్క భవిష్యత్తు ఆశీర్వాదకరముగా ఉండుటకును ప్రార్థించుదాం.

8 కన్నవారిని కోల్పోయి జీవించే పిల్లలను భవిష్యత్తును ప్రభువు ఆశీర్వాదించునట్లు ప్రార్థించుదాం.

9 ప్రతి సంవత్సరం మన దేశములో ఏర్పడే 4.6 లక్షలు మొదలుకొని 5 లక్షల రోడ్డు ప్రమాదాలు 1.5 లక్షల మంది ప్రాణాలు కోల్పోవు వారి సంఖ్య తగ్గునట్లును, విపత్తులు లేని ఇండియా దేశముగా మార్చబడుటకును ప్రార్థించుదాం.

10 ప్రపంచ స్థాయిలో రోడ్డు ప్రమాదాలలో ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోవు దేశముల జాబితాలో, ఇండియా కూడ, తమిళనాడు ప్రథమస్థానములో కలదు. వీటిని పూర్తిగా ఆటంకపరచబడునట్లు ప్రార్థించుదాం.

11 రవాణా మరియు హైవే శాఖలో గల లంచగొండులు నశించబడునట్లును, రోడ్లను పునర్నిర్మించడములో రాష్ట్ర ప్రభుత్వములు ముందుకు వచ్చుటకు భారముతో ప్రార్థించుదాం.

12 మద్యపాన మత్తులో వాహనములను నడిపేవారికి అపరాదము విధించునట్లు, తగిన శిక్షలు విధించునట్లు ప్రభుత్వము ముందస్తు చర్యలు తీసుకొనుటకు ప్రార్థించుదాం.

13 అతివేగముగా వాహనములను నడుపుటవలన, రోడ్లలో సూచించబడియున్న వేగ నిబంధనలను మీరి వెళ్ళుటవలన, వచ్చే ప్రమాదాలు నివారించబడునట్లు ప్రార్థించుదాం.

14 దూరప్రయాణం చేసేవారు తగిన విశ్రాంతి మరియు నిద్ర లేకుండా వాహనమును నడుపుటవలన కలిగే రోడ్ల ప్రమాదాలు తప్పించబడునట్లు ప్రార్థించుదాం.

15 పొగాకు అలవాటువలన సంవత్సరానికి 13 లక్షల 50 వేలకన్నా ఎక్కువమంది ప్రాణాలు కోల్పోవు అవలక్షణ స్థితి మార్చబడుటకు ప్రార్థించుదాం.



**16** ఇండియాలో 10లో ఒకరు పొగాకు సంబంధమైన రోగములు తమ యొక్క ఆయుష్యుకు ముందుగానే ప్రాణాలు కోల్పోయే పరిస్థితి మారుటకు ప్రార్థించుదాం.

**17** పొగాకు సంబంధమైన రోగములకు, ప్రతిసంవత్సరం ఇండియా రూ.1.77 లక్షల కోటికన్నా ఎక్కువ మొత్తము ఖర్చుచేయుచున్నది. పొగత్రాగే అలవాటుకు బానిసగా ఉండే వారికి దీనినుంచి విడుదల పొందుకొనుటకు ప్రార్థించుదాం.

**18** సిగరెట్టు మరియు బీడి విక్రయమును ఇండియా మొత్తము నిషేదించునట్లు Bంద్ర రాష్ట్ర ప్రభుత్వములకు ప్రధాన న్యాయస్థానము ఆజ్ఞజారీ చేయునట్లు ప్రార్థించుదాం.

**19** దేశము మొత్తము గడచిన పది సంవత్సరములలో 17 లక్షలకన్నా ఎక్కువైన వారు హెచ్.ఐ.వి – రోగము చేత ప్రభావితమయ్యి యున్నారు. వీరందరు స్వస్థత పొందుకొనునట్లు ప్రార్థించుదాం.

**20** ఈ రోగము చేత మరణము నిశ్చయము అని తెలిసికూడ తెగించి పాపములో పాలుపంచుకొనే మనుష్యులు మారుమనస్సు పొందుకొనునట్లు, ప్రభావితమయ్యియున్న ప్రజలు సమాజములో గౌరవంగా వ్యవహరించాలని ప్రార్థించుదాం.

**21** హెచ్.ఐ.వి వ్యాప్తి ఎక్కువ ప్రభావితమయ్యి యున్న రాష్ట్రములు – ఆంధ్రా 3,18,814, మహారాష్ట్ర 2,84,511, కర్ణాటక 2,12,982, తమిళనాడు 1,16,536, ఉత్తర ప్రదేశము 1,10,911, గుజరాత్ 87,440. ప్రభావితమయిన రాష్ట్రములు ఇందులోనుంచి బయటికి వచ్చునట్లు ప్రభుత్వము తగిన చర్యలు తీసుకొనునట్లు ప్రార్థించుదాం.

**22** ఏ తప్పు చెయ్యని పరిస్థితిలో, కన్నవారు చేసిన తప్పుల మూలంగా పుట్టినప్పటినుంచే ఎయిడ్స్ రోగముచేత ప్రభావితమైన పిల్లలమీద ప్రభువు దయకలిగి సంపూర్ణ స్వస్థతను అనుగ్రహించునట్లు ప్రార్థించుదాం.

**23** ఎయిడ్స్ రోగము గురించిన అవగాహనలు ప్రజల మధ్యలో ఏర్పరచునట్లు Bంద్ర రాష్ట్ర ప్రభుత్వములు తీవ్రమైన చర్యలు తీసుకొనునట్లు ప్రార్థించుదాం.

**24** సంఘములలో స-న స త్యం, ప్రేమ, ఏకమనస్సు దేవుని ప్రజల మధ్యలో కనబరచబడుటకు, చిన్న పిల్లలు, యవ్వనస్థులు ఆత్మలో వేడియగుటకు ప్రార్థించుదాం.

**25** ప్రభువు పరిశుద్ధునిగా ఉన్నందువలన, ప్రభువును ఎరిగిన ప్రతి యొక్క దేవుని ప్రజలు, ప్రభువునందు తమ్మును పరిశుద్ధపరచుకొనుటకు సిద్ధముతో దేవునిని ఆరాధించుటకు ప్రార్థించుదాం.

**26** అంత్యదినాలలో శరీరులందరిమీద తన ఆత్మను కుమ్మరించెదను అని వాగ్దానము చేసిన దేవుడు, ఈ రోజులలో దాహముతో ఉండే ప్రతి యొక్కరికి ఆయన యొక్క అభిషేకమును విస్తారముగా కుమ్మరించునట్లు ప్రార్థించుదాం.

**27** కోరికతో అడిగే ఒకరి మీద ప్రభువు అగ్ని అభిషేకమును కుమ్మరించునట్లు, వరములచేతను, ఫలములచేతను నింపి, అద్భుత సూచనలను చేయునట్లును, అంత్యకాల ఉజ్జీవము సంఘములలో కుమ్మరించబడునట్లును ప్రార్థించుదాం.

**28** దేశములను చెరిపే వ్యభిచారం, వేశ్యతనపు ఆత్మలు, హత్య, మహమ్మారి రోగములు, మత్తు పదార్థాలకు బానిసగాచేసే బానిసపు ఆత్మలు నశించబడునట్లును ప్రతియొక్కరు విడిపించబడునట్లును ప్రార్థించుదాం.

**29** ప్రపంచములో గల దేశములలో సువార్త ప్రకటించబడునట్లును, సమస్త నగరములలోను గ్రామములలోను సంఘములు స్థాపించుటకును, దేవుని రాజ్యము నిర్మించబడుటకును ప్రార్థించుదాం.

**30** ఈ అంత్యకాలములో ఆత్మ భారము కలిగిన సేవకులు విస్తారముగా లేచుటకును, ప్రపంచం ఇంతవరకు చూడని అతిగొప్ప రక్షణను సమస్త దేశములలోను ప్రభువు ఆజ్ఞాపించునట్లును బ్రతిమలాడి ప్రార్థించుదాం.

# సంచలన వార్తలు!





Hi Friends, అందరు ఎలా ఉన్నారు? ప్రభువైన యేసు క్రీస్తు యొక్క నామములో మీకు నా యొక్క శుభాకాంక్షలు. సంచలన వార్తలు అనే శీర్షికలో మిమ్మల్ని మరలా కలుసుకొనుటలో చాలా సంతోషించుచున్నాను.

లేఖనములో దేవుడు అబ్రాహామును చూసి నీవు లేచి దేశము యొక్క పొడవు, వెడల్పు ఎంతో, అంతవరకు నడిచి సంచరించు; నీకు దానిని అనుగ్రహిస్తాను అని, యెహోషువను చూసి, మీ యొక్క కాలు మోపే అన్ని సమస్త స్థలమును మీకు అనుగ్రహించియున్నాను అని చెప్పుటను, యేసయ్యా మంచి చేసేవానిగానే సంచరించుటను, దాని ద్వారా అనేక అద్భుత సూచనలు జరుగుట చూడగలము. వీటిని దేశమంతటా జరిగింపజేయుటను దాని ఫలితముగా దేశములను, పట్టణములను, ప్రజలను స్వతంత్రముగా వీరికి అనుగ్రహించుటకు మనము లేఖనములో చూచుచున్నాము. ఇవి prayer walkకు ముందు మాదిరిగా ఉన్నది.

**నేడు prayer walk ద్వారా అద్భుతములు జరుగునా? ప్రజలు, పట్టణములను స్వతంత్రించుటకు సాధ్యమగునా? అని ఆలోచించి చూసెటప్పుడే, మన తమిళనాడులో కొన్ని ప్రాంతములనుంచి సంచలన కరమైన వార్తలు మనకు లభించియున్నది.**

ఒక సహోదరి ఆదివారము ఆలయమునకు వెళ్ళే మార్గములో ఒక తంత్రము చెప్పే ఒక గుడి ఉండుటను చూసి హృదయములో భారము కలిగెను. ప్రతిసారి ఆ ప్రాంతమునకు వెళ్ళేటప్పుడు అందుకొరకైన పట్టుదలతో ప్రార్థించుటకు ప్రారంభించారు. ఆ సహోదరి ప్రార్థించే కొలది ఒక మార్పు కలిగింది. కాని ఆ మార్పు ఇంకా అ సహోదరి యొక్క హృదయములో భారమునిచ్చింది. ఏలయనగా ఆ తంత్రము చెప్పే స్థలము ఎదిగి ఇంకా అనేకులు వచ్చే ప్రాముఖ్యత కలిగిన స్థలముగా మారినది. ఈ సహోదరికి ఒక చింత, ప్రభువా ఈ స్థలమునకు వచ్చేటప్పుడంతా నేను ప్రార్థించుచున్నాను. ఇది ఇంతగా ఎదిగిపోయిందే అని చింతించారు. అయినను వారు ప్రార్థనను వదలలేదు. ఇంకా తీవ్రంగా ప్రతిసారి ఆ స్థలమును చూసి ప్రార్థించారు. ఏమి ఆశ్చర్యం! ఒక కొద్ది రోజులలో ఆ స్థలమే అక్కడ లేదు; ఆ

నిర్మాణములు కూల్చబడి దుకాణాలుగా మార్చబడినది. దానికి తరువాత వారి యొక్క సంఘమునకు అనేక క్రొత్త విశ్వాసులు వచ్చారు.




మరియు ఒక ప్రాంతములో ఒక బృందమువారు ప్రార్థన నడక మరియు సువార్త పరిచర్యను చేయుచున్నారు. వారు ఒక గ్రామ మార్గము గుండా నడుచుచున్నప్పుడు. ఒక వయసైన తాతగారు పుల్ల సహాయముతో నడుచుచున్నారు. ఆ బృందములో ఉండే ఇద్దరు సహోదరులు అక్కడ తాతవద్ద మాట్లాడారు. యేసయ్యను గురించి, ఆయన చేసిన అద్భుతములను గురించి, ఆ స్థలములోనే ఆ తాతగారి కొరకు ప్రార్థించారు. జరిగింది ఏమనగా, ఆ ప్రార్థనకు తరువాత ఆ తాతా పుల్ల సహాయము లేకుండా నడుచుటకు ప్రారంభించారు. ఆ బృందమువారు దేవుని మహిమపరచారు. దానికి తరువాత ఆయన వెళ్ళే మార్గమంతా యేసయ్య ద్వారానే ఇది సాధ్యమయ్యింది, ఆయనే నన్ను స్వస్థపరచారు అని చెప్పుటకు ప్రారంభించారు. ఆ బృందమువారు వెళ్ళిన ఆ గ్రామములోను అనేకులకు సువార్తనందించారు.

ఇంకొక గ్రామ ప్రాంతములో కొందరు సహోదరిలు ప్రార్థన నడకకొరకు మాత్రము వెళ్ళియున్నారు. అప్పుడు అకస్మాత్తుగా ఒక కుటుంబమును కలుసుకొనుట సంభవించింది. వారు ఆ ఇంట్లో ఉండే చిన్న బిడ్డ Tonsil వ్యాధిచేత ప్రభావితమయ్యియుండుటయు. ఆ Tonsil గడ్డను operation చేసి తీయవలెను అని వైద్యుడు చెప్పియుండుటను ప్రార్థన నడకకు వెళ్ళిన సహోదరివద్ద చెప్పినారు. వీరు వారికొరకు ఆదరణగా మాట్లాడి. యేసయ్య గురించి చెప్పి వారికొరకు ప్రార్థించి వెనుతిరిగారు. ఏమి ఆశ్చర్యము. మరుసటి రోజు ఆ బిడ్డ యొక్క తల్లిగారు ఈ సహోదరికి call చేసి, నేడు వైద్యుడిని కలిసాము ఆయన ఆ operation అనవసరం, గడ్డ ఉండిన స్థలమే తెలియడం లేదు అని చెప్పినట్లుగా సంతోషముతో చెప్పారు.

**వీటిని వినేటప్పుడు ఆశ్చర్యముగా ఉన్నది కదా? ప్రార్థన నడక, సువార్త పరిచర్య ఎంత ప్రాముఖ్యతను కలిగియుంది చూశారా friends? మనము ప్రార్థన నడక వెళ్ళేటప్పుడు మనము దృష్టిద్వారా కూడ శత్రువు యొక్క కోటలు తొలగిపోవును. నోటి మాటలద్వారా అద్భుతములు జరుగును. సాతాను రాజ్యము వణుకును. ప్రజలు విస్తారముగా మనకు లభించెదరు. మనము ప్రతిరోజు అనేక స్థలములకు ప్రయాణము వెళ్ళుచున్నాము, వెళ్ళే స్థలములలో మనం ప్రార్థిస్తూ వెళ్ళేటప్పుడు ఒక మార్పును చూడగలము. కాబట్టి ప్రార్థనతో వెళ్ళెదము, సువార్త చెప్పెదము, దేశమును స్వతంత్రించెదము!**






# ఉజ్జీవపు విత్తనములు!

## అలెక్సాండ్రియా డప్

నేటి ఉజ్జీవము కొరకు నాడే విత్తబడిన మనుష్యులు, ఎటువంటి వసతి అవకాశములు ఎదురుచూడకుండా ప్రజలకొరకు తమ ప్రాణాలనే ఇచ్చారు. వారిని గురించి నేటి యవ్వనస్థులకు ఎరిగియుండుటకు అవకాశము లేదు. కాబట్టి వారి గురించి తెలుసుకొనుటకు గడచిన 9 నెలలుగా "ఉజ్జీవపు విత్తనములు" అనే శీర్షికలో క్రీస్తు కొరకు తమ జీవితమునే సమర్పించుకొనిన పలువురిని గురించి చూచుచున్నాము. గడచిన నెల ప్రపంచములోనే ఎక్కువ కష్టమైన పనులను నాకు అనుగ్రహించండి అని అడిగి, సువార్తను బహిరంగముగా చెప్పుటకు ఎక్కువ ఆటంకము కలిగిన చైనా దేశములో, 25 సంవత్సరములు శ్రమించి, చైనా భాషలో లేఖనమును మొదటగా తర్జుమా చేసి, నశించిపోని క్రీస్తు వాక్యమును చైనా ప్రజల హస్తములో లభించునట్లు చేసిన రాబర్ట్ మోరిసన్ అనబడే మిషనరీని గురించి చూశాము. ఈ నెల 18వ శతాబ్దంలో దేవుని సహకారముతో ఇండియాకు ఒక క్రొత్త స్థలమునకు వచ్చిన, అగ్రకుల ప్రజలకు సువార్తకు చెవియొగ్గునట్లు చేసిన ఒక మిషనరీని గురించి చూడబోవుచున్నాము.



1806వ సంవత్సరము ఏప్రిల్ 25వ 6దీన  స్కాట్లాండు దేశములో పుట్టి పెరిగారు అలెగ్జాండర్ డప్ (Alexander Duff). వీరు ఆంద్రుస్ విశ్వవిద్యాలయంలో లేఖన పట్టాను, సాంBతికరంగంలో పట్టాను పుచ్చుకున్నారు. 1820వ సంవత్సరము స్కాట్లాండులో ప్రాణాదానం, మిషనరీ భారము నిప్పువలే వ్యాపించింది. అప్పుడు అలెగ్జాండర్ ప్రభువు అంగీకరించి, 23వ వయస్సులో మిషనరీగా సేవకు తన్ను అప్పగించుకున్నారు. 1829వ సంవత్సరం స్కాట్లాండుకు దేవాలయం ఇతనిని మొదటి మిషనరీగా నియమించింది. అదే సంవత్సరం Anne Duff అనే మహిళను వివాహము చేసుకున్నారు. దాని తరువాత 1830వ సంవత్సరము అతను కూడ ఆయన యొక్క భార్య ఇండియాలో గల ఉన్నత జాతీ ప్రజలను సువార్త చేత కలుసుకొనుటకు క్రొత్త దర్శనముతో కలకత్తాకు మిషనరీగా పడవ ప్రయాణం చేశారు. ఈ ప్రయాణమప్పుడు 2 పడవ ప్రమాదాలను ఎదుర్కొనవలసి వచ్చింది. అందులో ఒకటి తన యొక్క సమస్త పుస్తకములను, కరపత్రములను, ఆస్తులను కోల్పోయారు.

నష్టాల మద్యలోను మనస్సు తొట్రపడకుండా ప్రయాణమును కొనసాగించారు. ఇండియా వచ్చిన వెంటనే

తన యొక్క క్రొత్త దర్శనమైన పాశ్చాత్యకళా సాంBతికత మరియు ఆంగ్లము, లేఖనము నేర్పించి దాని ద్వారా అగ్రకుల ప్రజలు మూఢనమ్మకాలు తొలగించి వారియొక్క జ్ఞానకన్నులను తెరచి, యేసయ్యే రక్షకుడు అనే దానిని వారికి తెలియజేయుటకు సిద్ధమయ్యారు.

ఆయన ఇండియా నుంచి వచ్చుటకు ముందు ఐశ్వర్యవంతులు మరియు అగ్రవర్ణజాతీయులు, సువార్తకు చెవియొగ్గు అవకాశములు చాలా తక్కువగానే ఉండినది. గ్రామములో నివసించిన బీద ప్రజలు, తక్కువ కులపు వ్యక్తులు సువార్తకు చూపించిన శ్రద్ధ వీరివద్ద లేదు.

దీని ద్వారా ఇండియాలో క్రైస్తవ్యమును స్థిరముగా నిలిపియుంచుటకు సాధ్యము అనేది ఆయన యొక్క కోరిక నమ్మకముగా ఉండినది. ఈ మిషనరీ దర్శనమును అప్పుడు ఇండియాలో ఉండిన మిషనరీలకు, విద్యా సంస్థల యొక్క ప్రతినిధులు కఠిణంగా నిందించినప్పుడు కూడా, ఇతను మనస్సు తొట్రుపడకుండా ఇండియాకు వచ్చి కొన్ని నెలలలోనే ఒక ఆంగ్ల పాఠశాలను అయిదుగురు విద్యార్థులతో ప్రారంభించారు. ఒక వారములోనే 300 విద్యార్థులు చేరారు. ఒక గుంపు అగ్రవర్ణజాతివారు బెంగాళి భాషను మాత్లాడే యువకులు ఎక్కువ శ్రద్ధను చూపించారు. పాశ్చాత్యకళ, సాంBతికత, ఆంగ్లము నేర్పించబడినను క్రైస్తవ మత బోధనను ఆధారము చేసుకొని ఎక్కువ ప్రాముఖ్యత కలిగినదిగాను ఉండినది. ప్రతి రోజు ప్రార్థనతో పాఠశాల ప్రారంభించబడి, లేఖనములో ఒక భాగము వాక్యము చదవబడి, వివరణనివ్వబడింది. పాఠ్యప్రణాళిక మరియు లేఖనము ఒB వరుసలో నేర్పించబడినది. పాఠశాల ప్రారంభించి మూడు సంవత్సరములు నలుగురు క్రీస్తుని అంగీకరించి బాప్తిస్మము పొందుకొన్నారు.



దీనిని చూసి భయపడిన కొందరు పాఠశాలను వదిలి బయటికి వెళ్ళినను, శ్రద్ధ కలిగిన అనేకులను దేవుడు, ఆయన యొక్క పాఠశాలకు తీసుకొనివచ్చారు. పాఠశాల ప్రారంభించిన పదవసంవత్సరములో ఈయన యొక్క పాఠశాలలో 800 మంది విద్యార్థులు చదివారు. పొయ్యినివాడే అమ్మాయిలకు చదువు ఎందుకు? అని ప్రశ్నించే కాలములో, అగ్రవర్ణ అమ్మాయిల కొరకు ఒక ప్ర6్యక  పాఠశాలను స్థాపించారు. ఇది పలు ఐశ్వర్యవంతులను ఆకర్షించింది. రోజులు గడిచే కొలది వేల కొలది విద్యార్థులు ఈయన పాఠశాలలో చేరారు. ఈయన పరిచర్య రోజులలో బాగా చదివిన సామర్థ్యము కలిగిన అగ్రవర్ణ ప్రజలలో 33 మంది క్రీస్తుని అంగీకరించి వెంబడించారు. ఈ చిన్న కూడిక సమాజములో ఎక్కువ తాకిడిని ఏర్పరచేదిగాను అందులో కొందరు మిషనరీలుగాను బోధకులుగాను ముఖ్యమైన పరిశుద్ధ సంఘము యొక్క స్తంబములుగాను వర్ధిల్లారు అనేది అలేగ్జాండర్ డప్ పరిచర్య యొక్క గొప్ప విజయము.

ఇతను జీవించిన శతాబ్దములో ఒక విజయము గల మిషనరీగాను, మాటకారితనము కలిగిన (Missionary Orator) మిషనరీగాను వర్ధిల్లారు. ఇంగ్లాండు, ఐర్లాండు, స్కాట్లాండు, వేల్స్, అమెరికా వంటి పలురకాల దేశములలో ప్రయాణం చేసి, తన యొక్క పరిచర్య కొరకు ప్రార్థన, చేయుటకు సహాయాన్ని సేకరించాడు. ఇతని యొక్క అబివృద్ధి చర్యలవలన 100కన్నా ఎక్కువ మంది యువకులు విదేశాలకు మిషనరీ పరిచర్యకు ముందుకు వచ్చారు. ఈ మిషనరీ పద్ధతి విద్యను సువార్తను కలిపి ఇచ్చే పద్ధతి (Combining Education And Evangelism) ప్రపంచం వెంబడించుటకు ప్రారంభించారు.

**ప్రియమైన యవ్వనస్థులారా! అలేగ్జాండర్ డఫ్ దేవుడు అనుగ్రహించిన దర్శనము చొప్పున ఐశ్వర్యవంతులు, అగ్రవర్ణులు మధ్యలో సువార్తను ప్రసంగించుటకు అనేకులను ప్రభువునందు నడిపించారు. (Urbanisation) పట్టణములో వలసవెళ్ళుట ఎక్కువగుచున్న నేటి రోజులలోను విద్యకు ఎక్కువ ప్రాముఖ్యతనిచ్చే నేటి తల్లిదండ్రులు, విద్యార్థుల మధ్యలో మన యొక్క సువార్త పరిచర్య ఏమి? నగరములలో నాగరికముగా సర్వసంపన్నతతో ప్రజలను కలుసుకొనుటకు ప్రభువు మన అలేగ్జాండర్ డఫ్ వలే ఆహ్వానించినట్లయితే మనల్ని మనము అప్పగించుకొనెదమా?**






**నవంబరు వచ్చిందంటేనే మన మనస్సులో మొదటగా గుర్తుకొచ్చేది బాలల దినోత్సవమే, ప్రపంచములో పలు చక్కనైన రోజులలో, బాలల రోజు మిక్కిలి ప్రాముఖ్యత చెందింది. పిల్లల సంతోషము కొరకు చేసుకొనబడే ఈ రోజును గురించి కొన్ని ఆసక్తికరమైన విషయములు.**

**పిల్లలు అనేవారు ఎల్లప్పుడు తెల్లటి మనసు, నిష్కపటమైన హృదయము కలిగినవారు. 1889వ సంవత్సరము నవంబరు నెల 14వ తేది, అలహాబాదులో జన్మించిన జవహర్ లాల్ నెహ్రూ యొక్క జన్మదినమే, దేశము మొత్తము బాలల దినోత్సవముగా జరుపుకొనబడుచున్నది.**

నెహ్రు ప్రధానమంత్రిగా ఉండే రోజుల్లో, పిల్లలు మరియు యువకుల చదువు, అభివృద్ధికొరకు పలు ముఖ్యమైన ప్రణాళికలను నెరవేర్చారు. ప్రభుత్వ విధుల్లో ఎంత గొప్ప బిజీగా ఉండినను, పిల్లలతో సమయమును గడిపే అలవాటును కలిగియుండేవారు. "పిల్లలకు సరైన విధంగా విద్యనందించవలెను; అదే వారి యొక్క ఎదుగుదలకొరకైన విత్తనము" అనేదాంట్లో ఆయన ఎల్లప్పుడు శ్రద్ధకలిగియుండేవారు.

ప్రపంచములోనే ఎక్కువైన పిల్లలుగల దేశములలో ఇండియా ప్రథమ స్థానమును కలిగియున్నది. పిల్లలమీద నెహ్రూగారి ప్రేమ, నెహ్రూగారి మీద పిల్లలమీద హద్దులేని ప్రేమ కారణముచేతనే, ఆయన యొక్క జన్మదినమున పిల్లల దినోత్సవముగా జరుపుకొనబడుచున్నది.

కన్నవారు, పిల్లలతో మెలిగేటప్పుడు వారి లాగనే పిల్లలుగా మారినట్లయితేనే, రేపటి విజయవంతులుగా వారు రూపొందుట సాధ్యమవును. దేశము యొక్క అభివృద్ధికొరకు పునాదిగా వర్ధిల్లుతారు పిల్లలు. పసిప్రాయములో నేర్చుకునే అలవాట్లు తెలివి మాత్రమే, భవిష్యత్తులో వారి యొక్క జీవితములోను సమాజములోను ప్రతిఫలించును.

అందువలన, పసిప్రాయములోనే మంచి అలవాట్లను విత్తి, మంచి స్నేహితులతో మెలిగేట్లు చేయుట చాలా అవసరము. అప్పుడే వారికి సోదరభావము, సహాయం చేసే మనస్తత్వం అభివృద్ధి చెందును.

ప్రతియొక్క బిడ్డకు ప్రత్యేకమైన కలలు ఉండును. కన్నవారు వాటిని గ్రహించి, నెరవేర్చుటకు శిక్షణనివ్వవలెను. పిల్లల దినోత్సవములో, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తమలోని లోటుపాట్లను పక్కనబెట్టి, పిల్లల యొక్క శ్రద్ధ, అనుభవం, కోరికలు, మెలిగేవిధానం, మానసికస్థితి వంటివాటిని క్షుణ్ణంగా పరిశీలించుట వారియొక్క భవిష్యత్తుకు అతిపెద్ద పెట్టుబడిగా మారును.

పిల్లలు రేపటి సమాజపు స్తంబములు. "నేటి పిల్లలు రేపటి దేశపు పౌరులు" అనేవిధంగానే, వారి యొక ఎదుగుదల మాత్రమే దేశము యొక్క ఎదుగుదల.

**కాబట్టి, 2025 నవంబరు 14వ తేదిన మనము జరుపుకొనబోవు బాలల దినోత్సవములో, ప్రతి యొక్క బిడ్డ యొక్క కలలను, సామర్థ్యములను గురించి, ప్రేమ ప్రోత్సాహమునందించి, వారు సంతోషముగాను ప్రయోజకులుగాను ఎదుగుటకు సహకరించుదాం.**



# సిద్ధముగా ఉండిన దావీదు

యెష్షయి తన కుమారుడైన దావీదువద్ద, తన సహోదరులకు ఆహారమునందించి, వారి క్షేమసమాచారమునడిగి రమ్మని పంపినప్పుడు, సౌలు, ఇశ్రాయేలీయులందరు ఏలా లోయలో ఫిలిష్తీయులకు వ్యతిరేకంగా యుద్ధమునకు పంక్తులు తీర్చి యుండుటను దావీదు చూసెను. గోల్యాతు గర్జనను చూసి ఇశ్రాయేలీయులందరు యుద్ధమునకు ముందుకు రాలేదు. దావీదు, “నేను యుద్ధమునకు సిద్ధముగా ఉన్నాను” అన్నవెంటనే, దావీదు యొక్క సహోదరులు అతనిమీద కోపము తెచ్చుకొని. అందుకు దావీదు, “నేను ఇక్కడ వచ్చినందుకు కారణం లేదా?” అని అడిగాడు. సౌలు తన యొక్క యుద్ధ వస్త్రములను తనకు ధరింపజేసి పంపినప్పుడు దావీదుకు అందులో అలవాటులేనందువలన వాటిని నిరాకరించి, 5 నున్నటి రాళ్ళను తీసుకొని, తన చిక్కములో నుంచుకొని. చేతికర్రను తన చేతపట్టుకొని పోయేను, తన వడిశెలను తీసుకొని తన నడుములో చెక్కుకొని, గోల్యాతు ముందుగా నిలబడ్డాడు. దావీదు, గోల్యాతును చూసి భయపడనందువలన గొల్యాతు కోపములో దావీదు వైపు చూశాడు. దావీదు తన చిక్కములో ఉండే నున్నటి రాళ్ళను తీసుకొని, వడిశెలలో ఉంచి గురిచూసి గొల్యాతు నుదుటిమీద కొట్టెను. గొల్యాతు నేలకొరిగి పెద్ద పర్వతము పడినట్లు పడ్డాడు. (1 సమూయేలు 17:1-40).

**ప్రియమైన యవ్వనస్థులారా, గొఱ్ఱెలను మేపుచున్న దావీదు తన గొఱ్ఱెలను క్రూరజంతువులనుంచి కాపాడుటకు ప్రభువు బలముతో ఎల్లప్పుడు సిద్ధముగా ఉన్నారు. అలా వచ్చిన పరిస్థితికి సిద్ధముగా ఉండినందువలన రాక్షసుడైన గొల్యాతును ఎదిరించి నిలబడి పోరాడి విజయము పొందుకొన్నాడు. మీరు కూడా ఎల్లప్పుడు దావీదు వలే సిద్ధముగా ఉండుటకు అప్పగించుకొనెదరా?**



# సిద్ధముగాలేని లోతు భార్య

లోతు అతని యొక్క కుటుంబము అబ్రాహాముతో కనాను దేశములో ఒకటిగా జీవించేవారు. కనాను దేశములో ఒకటిగా జీవించుచుండేవారు. ఒక రోజు అబ్రాహాము. “మన యొక్క సమస్త జంతువులకు ఇక్కడ సరిపడినంత స్థలము లేదు, కాబట్టి నీవు ఒక వైపుకు వెళ్ళినట్లయి6 , నేను మరొక వైపుకు వెళ్ళెదను” అని చెప్పగా. తన యొక్క మృగములకు నీరు విస్తారమైన గడ్డి ఉండిన యొర్దానును ఎన్నుకొని లోతు వెళ్లెను. అక్కడనుంచి సొదొమ నగరమునకు వలసవెళ్ళాడు. సొదొమ నగర ప్రజలు దుర్మార్గమైన ప్రజలుగా ఉండేవారు లోతు మిక్కిలి మనోవేదనను కలిగారు. దేవుడు కూడా మనోవేదన కలిగి సొదొమ గొమొర్రా నగరమును నశించబోవుచున్నట్లు హెచ్చరించారు. ఇందుకొరకు ఇద్దరు దేవదూతలను పంపి, లోతు కుటుంబమును బయటికి పంపమన్నప్పుడు వారు సమయమును వృద్ధాగ కాలయాపన చేయుచుండగా, ఆ దూతలు, వారి హస్తములను పట్టుకొని ఆ నగరమునకు బయట తీసుకొని వెళ్ళి వదిలి “త్వరగా ఇక్కడి నుంచి వెళ్ళిపొండి” అని చెప్పి పంపివేశారు. లోతు అతని యొక్క కూతుళ్ళు సిద్ధముగా ఉన్నారు లోబడి వేగముగా పరుగెత్తారు. కాని లోతు యొక్క భార్యBమో లోకము అందులోని వస్తువుల మీద ఉన్న కోరికచేత, ఆ మార్పును అంగీకరించుటకు సిద్ధముగా లేనందువలన అక్కడ దేశమును వదిలి కొంత దూరము వెళ్ళినవెంటనే. కోరికతో తిరిగి చూసి ఉప్పుస్తంభమయ్యారు. (ఆది. 13:5-13; 20-33; 19:1-29).

**యవ్వనస్థులారా, దేనికైన సిద్ధముగా ఉండినట్లయితేనే ప్రభువు మిమ్మల్ని వినియోగించుటకు సాధ్యమవుతుంది. ప్రభువు వెళ్ళమని చెప్పే స్థలమునకు వెంటనే వెళ్ళుటకు మీరు సిద్ధముగా ఉన్నారా? లేదా వెనుతిరిగి చూచుచున్నారా?**